ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone Editorial — 74003
Office — 72243

ఉదయం ** Regd. A-369

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా	నేరుగా ద్వారా
సంవత్సరానికి	30.60	30.00	38.00
ఆరు నెలలకు	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాజియల్ 99 అంగుళాలవరకు కాలం అంగుళానికి	4.00
కంట్రాక్టు 100 అంగుళాలు 12 నెలలకు "	3.00
కరెంటు టెండర్లు, కోర్టు నోటీసులు "	6.00
కరెంటు అడ్వర్టైజ్‌మెంట్లు "	4.00

అడ్వర్టైజ్‌మెంటు మేనేజర్, ఆంధ్రభూమి, A. సికింద్రాబాద్. (ఆం.ప్ర.) వివరాలకు

File Copy
Public Relations

సంపుటి 5 : సంచిక 179 * సికిందరాబాద్ 1-4-1965 గురువారం * 6 పేజీలు : 7 పైసలు

శ్రీకాకుళం జిల్లాలోని 21 సరిహద్దు గ్రామాలపై ఒరిస్సా కన్ను

కలకత్తాకార్పొరేషన్‌లో కాంగ్రెస్ బలం తగ్గుదల

(కలకత్తా, మార్చి 31 పిటిఐ)

కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్‌లో అధికార పక్షమైన కాంగ్రెస్ పార్టీ తన పూర్తి మెజారిటీని నిలబెట్టుకోలేకపోయింది. గత ఆదివారం వాడి జరిగిన మునిసిపల్ ఎన్నికల ఫలితాలు నేడు వెల్లడైనాయి.

వందమంది సభ్యులుకల కలకత్తా కార్పొరేషన్‌కు తొలిసారిగా వయోజన వోటింగ్ పద్ధతిపై పోలింగ్ జరిగినది. 1589 మంది అభ్యర్థులు వంద స్థానాలకు పోటీ చేశారు.

పార్టీల మధ్య బలాబలాలు: కాంగ్రెస్ 49, వ్యాపార సంఘటన: 34 ఫార్వర్డ్ బ్లాక్ (మార్క్సిస్టు) 5, జనసంఘం: 1 ఇండిపెండెంట్స్ 11

నేడు ఎన్నికైన పౌర సమాజ్ సభ్యులలో ఆరుగురు ప్రొగ్రెసివ్ సభ్యుడొకరు రక్షణ నిబంధనలక్రింద ఇప్పుడు జైలులో ఉన్నారు

కాంగ్రెస్ అన్ని స్థానాలకు పోటీ చేసినది. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు రెవెల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ, రెవెల్యూషనరీ సోషలిస్టుపార్టీ, ఫార్వర్డ్ బ్లాక్ (మార్క్సిస్టు) వర్కర్స్ పార్టీ కలిసి పర్వదిన ఐక్యపౌర సంఘటన్ 87 స్థానాలకు పోటీ చేసినది వీరిలో ఎనిమిది మంది ఇండిపెండెంటు సంయుక్త సోషలిస్టు పార్టీ, ఫార్వర్డ్ బ్లాకు కలిసి పర్వదిన ప్రోగ్రెసివ్ కమిటీస్ బ్లాక్ 40 స్థానాలకు పోటీ చేసినది

రొడీషియా పార్లమెంట్ రద్దు

సాలిస్బరీ, మార్చి 31

రొడీషియా ప్రధాన మంత్రి ఇయాన్ స్మిత్ నిన్న రాత్రి పార్లమెంట్ను రద్దుచేసి, మే 7వ తేదీ నాడు దేశంలో సాధారణ ఎన్నికల నిర్వహణకు నిర్ణయించారు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వెల్లడి

బలవంతంగా శిస్తులు వసూలు చేస్తున్నట్టు కూడా వివరణ

హైదరాబాద్, మార్చి 31

శ్రీకాకుళం జిల్లాలోని కొన్ని సరిహద్దు గ్రామాలను కైవసం చేసుకోడానికి ఒరిస్సా ప్రభుత్వం యత్నిస్తున్నదని రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు వెల్లడించారు.

సభ్యులు ఆశ్చర్యచకితులై వింటుండగా ముఖ్యమంత్రి గంజాయి భద్ర గ్రామంలో ఒరిస్సా రెవెన్యూ అధికారులు బలవంతంగా శిస్తులువసూళ్లు చేస్తున్నారనికూడా వెల్లడించారు. ఉభయ రాష్ట్రాలకుచెందిన అధికారులు సమావేశాలు జరుపుతున్నందున పరిస్థితి సామరస్యంగా పరిష్కారమవుతుందని రైతులు విశ్వసించేరుతున్నారని కూడా అన్నారు.

నిజమైనవైనా, కల్పితమైనవే అయినా సరిహద్దు వివాదాలన్నిటిని పరస్పర సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలన్న విధానాన్ని అనుసరించి ముందు మేము ఒరిస్సా ముఖ్యమంత్రితో చర్చలు జరపగలమని అన్నారు. ఈ లోగా ఒరిస్సా అధికారుల నిర్బంధపు చర్యలను ప్రతిఘటించడానికి తగు ప్రతి చర్యలు గైకొనవలసినదిగా కలెక్టర్ మంచి పదవులను నివేదిక అందిస్తే వెంటనే స్థానిక అధికారులకు ప్రభుత్వం ఆదేశాలివ్వగలదని ఆయన అన్నారు.

ఒరిస్సా ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలో మొత్తం 21 గ్రామాలపై కన్నువేసినదని ముఖ్యమంత్రి తెలిపారు.

పాలిపెంట పంచాయతీ సమితిలోని కొన్ని గ్రామాలలో ఒరిస్సా అధికారులు రైతులమంచి శిస్తువసూలుచేస్తున్నారన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తూ శ్రీ డి మూరిదొర తెచ్చిన కాల్ అటెన్షన్ తీర్మానంపై ప్రకటనచేస్తూ మంత్రి ఈ విషయాలు తెలిపారు.

తమ ప్రకటనలో ముఖ్యమంత్రి మొదట ఒరిస్సా ప్రభుత్వం 1955 కోటియా గ్రామం తమదన్న వాదం లేవదీశారని ఆ తర్వాత 1957 కాదిపాడు అనే కాదివలస వద్దకి రేంగింగ్, యెరువవేంబి దిగువవేంబి గంజాయిభద్ర ధూళిభద్ర మోహాపాడి బోడవలస అనే తొమ్మిది గ్రామాలు తమవేనని అన్నారని దెప్పారు.

గంజాయిభద్ర ఈ విధంగా ఒరిస్సా తనదన్న గ్రామాలలో ఒకటని ఆయన అన్నారు. మొదట రెవెన్యూబోర్డు సభ్యుల స్థాయిలో చర్చ జరగాలని ఒరిస్సా మాచించినదని. శిస్తువసూలు చేయమని వారు ఒప్పుకున్నారని అయితే గత మూడేళ్ళలోబారు తమ పాలనాధికారాలను ఒక్కటొక్కటే అమలు పరుస్తున్నారని, ఉచితంగా పశువుల పన్ను విధించాయనీ బలవంతంచేయడం రుణాలమంజూరు చేయడం ఆదిమజాతివారికి కోర్టుకీడ్పడం వంటిచర్యలు గైకొంటున్నారని అన్నారు

1963 ఫిబ్రవరినెలలో గంజాయిభద్రలో మన ప్రభుత్వోద్యోగులు నిర్వహించిన పంచాయతీసమావేశం అప్పుడు ఒరిస్సా రెవెన్యూమంత్రిగా ఉన్న శ్రీ సదాశివ త్రిపాఠీ పోలీసుచర్య అని ఆరోపించారని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఒరిస్సా రాష్ట్రాన్ని నిశ్చాటుచేస్తూ కేంద్రప్రభుత్వం

మిగతా 5వ పేజీలో

చైనా ప్రధానితో షేక్ అబ్దుల్లామంతనాలు

న్యూఢిల్లీ, మార్చి 31 (పి.టి.ఐ.)

షేక్ అబ్దుల్లా నిన్నఆర్జీర్సులో చైనా ప్రధాని చౌఎన్-లైని కలుసుకున్నారు పీకింగ్ రేడియో పై విషయాన్ని ప్రకటించినట్టు "ఆకాశవాణి" నేటి రాత్రి తెలియ జేసింది

షేక్ అబ్దుల్లాను చైనా వెళ్లనివ్వమని ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 31 (పి.టి.ఐ)

షేక్ అబ్దుల్లాను భారత ప్రభుత్వం చైనాకు అసలు వెళ్లనివ్వదని ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి నేడు అన్నారు.

ఈ వైఖరిని ప్రభుత్వం షేక్ అబ్దుల్లాకుకూడా తెలియపరచగలదని అన్నారు.

అంతకు ముందు ఈ విషయంపై విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఇచ్చిన సమాధానపట్ల సభ్యులు అసంతృప్తిని ప్రకటించగా ప్రధాని పై ప్రకటన చేశారు.

అంతకుముందు సర్దార్ స్వరణ్ సింగ్ "షేక్ అబ్దుల్లా చీనా వెళ్ళడం వాంఛనీయం కాదనే మేము భావిస్తున్నాము" అని అన్నారు. ఈవిషయంపై ప్రభుత్వానికి ఉన్న ఖచ్చితమైన అభిప్రాయాలను షేక్ అబ్దుల్లాకు తెలియపరుస్తామన్నారు

షేక్ అబ్దుల్లా ప్రస్తుతం పాగిస్తున్న విదేశ పర్యటనకై 35వేల రూపాయల వరకు విదేశమారకద్రవ్యం ఎందుకు కేటాయించాలనిసభ్యులు ప్రశ్నించారు

కాశ్మీర్ ముస్లిమ్‌నని షేక్ అబ్దుల్లా దరఖాస్తులో వ్రాసినప్పటికీ కూడా ఆయనకు పాస్‌పోర్టు ఎందుకిచ్చారనికూడాసభ్యులడిగారు ప్రభుత్వ ప్రతినిధులు లోక్‌సభలో, రాజ్యసభలో ఇచ్చిన సమాధానాలలోవ్యత్యాసమున్నదని శ్రీ హేమ్‌బరువా పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశారు. కాన్సిస్కర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ను తోసివేశారు.

కరీంనగర్ లో జిల్లా వ్యవసాయ మార్కెట్‌కు ఈ నెల 24వ తేదీనాడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన జరిపినప్పటి దృశ్యం

నౌబత్ పహాడ్ ప్రాంతంపై 122 మంది అక్రమ ఆక్రమణ

తాత్కాలిక సర్వే వల్ల వెల్లడైనట్టు అసెంబ్లీకి మంత్రి సమర్పించిన ప్రకటనలో వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

నౌబత్ పహాడ్ ప్రాంతం తాత్కాలిక సర్వే ప్రకారం అక్కడి ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్న వారి సంఖ్య మొత్తం 122 అని, 15 ఎకరాల 10 సెంట భూమి ఈవిధంగా అక్రమ ఆక్రమణల క్రింద ఉన్నదని నేడు అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి వెలడించారు.

ఉత్తరం, పశ్చిమదిశలలో పచివాలయరోడ్డు, దక్షిణాన పబ్లిక్ గార్డెన్స్ రోడ్డు తూర్పున హిల్ ఫోర్ట్ రోడ్డుకలిగి ఉన్న ప్రాంతాన్ని నౌబత్ పహాడ్ ప్రాంతమని సర్వేసిబ్బందినిర్ణయించినట్టు మంత్రి ప్రకటనలో ఉన్నది

ఈ ఆక్రమణలలో ఎక్కువ భాగం ప్రైవేట్ వ్యక్తులు ఇళ్ళనిర్మించుకొన్నదే 12ఎకరాల 27సెంట్లభూమిని ఈవిధంగా కొందరు ఆక్రమించుకున్నారు. మరో ఎకరం 48 సెంట్ల భూమిని ఆదర్శనగర్ సహకార గృహ నిర్మాణ సంఘం ఆక్రమించుకున్నది. ఎకరం ఆరు సెంట భూమిలో కొందరు గుడిసెలు వేసుకున్నారు.

ఈ సర్వే కేవలంతాత్కాలికమైనదని, ఇది సమగ్ర సర్వాన్నకు ఒక ప్రాతిపదికగా మాత్రమే ఉపయోగిస్తుందని ఆ ప్రకటన తెలిపినది. దీనిని కలెక్టర్‌కు పంపినారు

నిబంధనలక్రింద అవసరమైన తుది చెకింగ్ చర్యలను ఒక ప్రత్యేకాధికారి ఇవ్వడుచేపట్టారనికూడా ఆ ప్రకటనలో ఉంది. ఈ పని మరో రెండు నెలలలో పూర్తికాగలదని మంత్రి అన్నారు అప్పీళ్ళుచేసుకోడానికి అవకాశం ఇచ్చిన తర్వాత తుదినిర్ణయాలు గైకొనబడినాయి. ఈ పనికి ఎంత కాలం పడుతుందనే విషయం అప్పీళ్ళ సంఖ్యపై ఆధారపడి ఉంటుంది. ఈ పనులన్నీ కూడా యేడాదిలోగాపూర్తిఅవుతాయి.

తుది చెకింగ్‌పనే అధికారిని ఈ దిగువ విమర్శలు ఎదుర్కొనగలదని ఈ సందర్భంలో మంత్రి సభ్యులద్వష్టికి తెచ్చారు. (1) తెలంగాణాప్రాంతంలో ఇంతవరకు గ్రామగ్రామంగా ఇటువంటి ప్రత్యేక పద్ధతిలో సర్వేపని జరపడం ఇదే మొదటిసారి. (2) ఇటువంటి దర్యాప్తులలో కాగల నష్టాలనివృత్తిచేసుకోడానికి పూర్వదృష్టాంతాలు లేవు 3) ఈ ప్రాంతంలోఉన్న గ్రామాలలో ఒకటి పూర్తిగా పరిశీలనా గ్రామంగావడం వల్ల పరిస్థితి మరింతక్లిష్టమైనది. (4) పరిశీలనా గ్రామంలో ఇదివరకు జరిగిన సర్వే కూడా ఏళ్ళక్రితం జరిగినది గనుక వ్రాతపనిలోను చెక్ చేసేటప్పుడు జరిగిన లోపాలను, ఆ తర్వాతజరిగినమార్పులను జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంటుంది.

అసెంబ్లీ సమావేశం నిరవధికంగా వాయిదా

హైదరాబాద్, మార్చి 31

1965-66 సంవత్సరపు ద్రవ్య వినియోగం బిల్లును 1964-65 సంవత్సరపు అనుబంధ పద్దుల తాలూకు ద్రవ్య వినియోగం బిల్లును ఆమోదించిన తరువాత రాష్ట్ర అసెంబ్లీ సమావేశం నేడు నిరవధికంగా ముగిసినది

ఈ సమావేశంలో సభ బడ్జెట్ సహా ఐదు బిల్లులను కూడా ఆమోదించినది. 777 సమస్యలపు గుర్తుగల ప్రశ్నలు 93 సమస్యపు గుర్తులేని ప్రశ్నలు, 2431 అనుబంధ ప్రశ్నలు అడగటం సమాధానాలివ్వడం జరిగినది

రాజ్యసభలో స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 31

భారత పాకిస్తాన్ హైకమిషనర్ల మధ్య నిన్న ఢాకాలో జరిగిన చర్చల గురించి ప్రభుత్వానికి ఇంతవరకు నివేదిక అందనప్పటికీ, కూచ్ బిహార్ సరిహద్దులలో నేటి సాయంత్రం నుండి కాల్పుల విరమణ అమలులోకి రావడం స్పష్టమేనని నేడు రాజ్యసభలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

పాకిస్తాన్ కాల్పులు కొనసాగిస్తున్న

సరిహద్దులలో కాల్పుల విరమణ అమలు

కలకత్తా మార్చి 31 (పి. టి. ఐ)

పశ్చిమ బెంగాల్-తూర్పు బెంగాల్ సరిహద్దులలో కూచ్‌బిహార్ - రంగాపూర్ మండలంలో భారత ప్రమాణ కాలమానం ప్రకారం నేటి సాయంత్రం 5 గంటల నుండి కాల్పులవిరమణఅమలులోకి వచ్చింది

కాల్పుల విరమణకు చిహ్నంగా పాకిస్తాన్ దళాలు తెల్లజెండా ఎగురవేసినట్లు ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వానికి నేటిరాత్రి అందిన సమాచారంద్వారా తెలుస్తున్నది

కాల్పులు విరమణ అమలులోకివచ్చిట్టు ధాకాలో తూర్పు పాకిస్తాన్ అధికారులు ధృవపరచారు. నేటి సాయంత్రం 5 గంటల తర్వాత అవాంఛనీయ సంఘటనలు జరగలేదని కూడా వారు పేర్కొన్నారు

కూచ్ బిహార్ సరిహద్దులలో భారత భూభాగంపై పాకిస్తాన్ దళాలు ఈ నెల 17వ తేదీనుండి తీవ్రంగా కాల్పులు సాగించిన విషయం పాఠకులకు విదితమే

మెక్లిగంజ్ సబ్‌డివిజన్‌లో తిప్పిమా గ్రామానికి ఎదురుగా పాకిస్తాన్ దళాలు తమ భూభాగంలో తెల్లజెండా ఎగురవేసాయి. మెక్లిగంజ్ బెరుబారీ మండలాలలో నేటిసాయంత్రం 5గంటల తర్వాత పాకిస్తాన్ కాల్పులు జరిపినట్టు వార్తలు లేవని ఇక్కడ అధికార ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

ఇది ఇలా ఉండగా, కూచ్ బిహార్ ప్రాంతంలో గత రాత్రి అంతా పాకిస్తాన్ కాల్పులు సాగించినదనీ, బెరుబారీ మండలంలో నిన్నటినుండి కాల్పులను ఉధృతం చేసిందని పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి అందిన వార్తలు పేర్కొంటున్నాయి

ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సిక్వేరా మరోఉద్యోగి సస్పెన్షన్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 31

వైద్య ఆరోగ్యశాఖల అసిస్టెంట్ డైరెక్టరు శ్రీమతి ఇ. డి సిక్వేరాను, అదే శాఖకు చెందిన మరో ఉద్యోగి శ్రీ రాజేశ్వరశాస్త్రిని సస్పెండ్ చేసారు

అంతగొండి నేరానికిగాను పై ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేసారు. దర్యాప్తు జరుగుతున్నది

మంత్రుల ప్రవర్తనా నియమావళికి పెక్కు రాష్ట్రాల ఆమోదం

లోక్‌సభలో హాథీవివరణ

న్యూఢిల్లీ, మార్చి 31 (పి టి ఐ)

మంత్రుల ప్రవర్తనా నియమావళిని నేడు రాష్ట్ర ప్రభుత్వాలు మినహాయించి, మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాయని హోమ్ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ జె ఎల్. హాథీ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ నియమావళిని ఆమోదించడం పై ఇంకా పరిశీలిస్తున్న నేడు రాష్ట్రాలు: అస్సామ్, మధ్యప్రదేశ్, మైసూర్, రాజస్థాన్, కాశ్మీర్, మహారాష్ట్ర, నాగాలాండ్.

కేంద్రమంత్రులు, పార్లమెంటరీ కార్యదర్శులందరూ తమ ఆస్తుల వివరాలను ప్రకటించారని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ హాథీ చెప్పారు.

ప్రజాసేవకులుగా మంత్రులు తమ ఆస్తులను బహిరంగంగా ప్రకటించాలని శ్రీ కామత్, శ్రీ పి. సి. కారు నాథ్ అన్నారు.

ఒక విధంగా మంత్రులు ప్రజాసేవకులేనని. ఏతే వారు ప్రభుత్వ సేవకులు కారని శ్రీహాథీ అన్నారు.

మంత్రుల కుమారులలో వయోజనులైన ఉద్యోగాలు చేసుకుంటున్నవారి ఆస్తులను మంత్రులు ప్రకటించిన ఆస్తి పాస్తులలో చేర లేదని శ్రీ హాథీ చెప్పారు

మంత్రులు అందచేసిన సమాచారం ఆధారంగా చేసుకొని విచారణచేసుకోవడానికి ప్రభుత్వం ఎట్టిచర్యలు గైకొంటున్నదని శ్రీ ఎస్. జి. రంగా అడిగారు. రాష్ట్రమంత్రులు తమ ఆస్తుల వివరాలను ముఖ్యమంత్రులకు సమర్పించారని ముఖ్య మంత్రులు తమ ఆస్తుల వివరాలను ప్రధానికి సమర్పించారని శ్రీ హాథీ చెప్పారు. వ్యక్తిగత వ్యక్తులు ఇచ్చిన సమాచారం సరియైనదేనని భావించాలని అయన అన్నారు.

కలకత్తా కార్పొరేషన్‌లో కాంగ్రెస్ బలం తగ్గుదల

(కలకత్తా, మార్చి 31 పిటిఐ)

కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్‌లో అధికార పక్షమైన కాంగ్రెస్ పార్టీ తన పూర్తి మెజారిటీని నిలబెట్టుకోలేకపోయింది. గత ఆదివారం వాడి జరిగిన మునిసిపల్ ఎన్నికల ఫలితాలు నేడు వెల్లడైనాయి.

వందమంది సభ్యులుకల కలకత్తా కార్పొరేషన్‌కు తొలిసారిగా వయోజన వోటింగ్ పద్ధతిపై పోలింగ్ జరిగినది. 1589 మంది అభ్యర్థులు వంద స్థానాలకు పోటీ చేశారు.

పార్టీల మధ్య బలాబలాలు: కాంగ్రెస్ 49, వ్యాపార సంఘటన: 34 ప్రోగ్రెసివ్ బ్లాక్ 5, జనసంఘం: 1 ఇండిపెండెంట్స్ 11

నేడు ఎన్నికైన పౌర సమాజ్ సభ్యులలో ఆరుగురు ప్రొగ్రెసివ్ సభ్యుడొకరు రక్షణ నిబంధనలక్రింద ఇప్పుడు జైలులో ఉన్నారు

కాంగ్రెస్ అన్ని స్థానాలకు పోటీ చేసినది. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు రెవెల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ, రెవెల్యూషనరీ సోషలిస్టుపార్టీ, ఫార్వర్డ్ బ్లాక్ (మార్క్సిస్టు) వర్కర్స్ పార్టీ కలిసి పర్వదిన ఐక్యపౌర సంఘటన్ 87 స్థానాలకు పోటీ చేసినది వీరిలో ఎనిమిది మంది ఇండిపెండెంటు సంయుక్త సోషలిస్టు పార్టీ, ఫార్వర్డ్ బ్లాకు కలిసి పర్వదిన ప్రోగ్రెసివ్ కమిటీస్ బ్లాక్ 40 స్థానాలకు పోటీ చేసినది

ఒరిస్సా వ్యవహారంలో కమిషన్‌ను నియమించే ప్రసక్తి లేదు: మంత్రి చాగ్లా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 31 (పి.టి.ఐ)

ఒరిస్సా వ్యవహారంపై దర్యాప్తునకు కమిషన్‌ను నియమించే ప్రసక్తే లేదని కేంద్ర విద్యామంత్రి, సభానాయకుడు శ్రీ ఎం.సి. చాగ్లా నేడు రాజ్యసభలో ఖండితంగా ప్రకటించారు.

పార్లమెంట్‌కు సమర్పించిన ప్రవర్తనా నియమావళి ననుసరించి ప్రధాని ఇదివరకే చర్య గైకొన్నారని ఆయన అన్నారు.

శ్రీ పట్నాయక్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రత్యేక ఆడిట్ పై అభ్యర్థించారని, ఈ నివేదిక రాష్ట్రశాసనసభ్యుల ముందు తప్పక చర్చకు రాగలదని ఇందులో ఎమైనా అవకతవకలు బయటబడినపక్షంలో చట్టసంబంధమైన చర్యలు తీసుకోగలరని శ్రీ చాగ్లా అన్నారు.

కొంతమంది ముఖ్యమంత్రులు ఇతర మంత్రులపై వచ్చిన ఆరోపణలనుగూర్చి గత 22వ తేదీన ప్రధాని సభలో చేసిన ప్రకటనపై జరిగిన చర్చలో కలిగించుకుంటూ శ్రీ చాగ్లా పై విధంగా అన్నారు

స్వతంత్రసభ్యుడు శ్రీ లోకనాథ్ మిశ్రా చర్చను ప్రారంభిస్తూ పట్నాయక్ పై ఫిర్యాదులపై వచ్చిన ఆరోపణలనుగూర్చి దర్యాప్తు జరపడానికి ఒక కమిషన్ నియమించాలని గట్టిగా కోరారు.

పార్టీ ప్రయోజనాలదృష్ట్యా అవసరమైతే పొట్టుడిసవాలని ప్రభుత్వం రద్దుచేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు.

బాలుగు గంటలసేపు జరిగిన చర్చలో సభ్యులు ఉద్వేగంతో ప్రసంగించారు ప్రతిపక్షాలుచేసిన ఆరోపణలనుకాంగ్రెసు సభ్యులు దెప్పాయిలో తిప్పికొట్టారు. చర్చ జరుగుతున్న సమయం ముఖ్యమంత్రి కొంతసేపు సభలో ఉన్నారు.

చర్చ అనంతరం దర్యాప్తునంఘాన్ని నియమించాలంటూ శ్రీ వాజ్ పేయీ ప్రవేశపెట్టిన తీర్మానం వీగిపోయినది.

శ్రీ ఎ.బి. వాజ్ పేయీ శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ గోవిందరెడ్డి శ్రీ గౌరీశంకర్, శ్రీ అబుల్ ఖనీదార్ శ్రీ ఎ.డి. మణి ప్రశ్నలు ప్రతిపక్షాల నుండి ప్రభుత్వ చర్యను నిశితంగా విమర్శించారు.

సి పి ఐ. నివేదికగా చలామణి అవుతున్నదాన్నిఆధారంగా చేసుకొనడం నిమ్నస్థాయిదని. శ్రీ చాగ్లా అన్నారు. దర్యాప్తునకు కమిషన్‌ను నియమించినపడంలో 2 సంవత్సరాలు పట్టిఉండేదనీ దానికి బదులు ప్రభుత్వం సత్వర చర్య గైకొన్నదని ఆయన అన్నారు. అక్రమంగా వ్యవహరించిన శ్రీ పట్నాయక్ శ్రీ మిశ్రాలు రాజీనామా చేశారని. తరువాత న్యాయ విచారణ జరిపించవలసిన అవసరంలేదని శ్రీచాగ్లా అన్నారు.

ప్రధాని శాస్త్రిపై వచ్చిన విమర్శలు తనకు బాధకలిగించినవని ఆయన అన్నారు.

తిరుపతి దేవస్థానం ఫైళ్ళు పోనేలేదట

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 31

తిరుపతి తిరుమల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయంనుండి అదృశ్యమైన 250 ఫైళ్ళలోను 212 ఫైళ్ళు ఇంతవరకు కనుపించాయి. ఇంకా కనుపించకుండా పోయిన 38 ఫైళ్ళు అంత ప్రాధాన్యం కలవి కావని హోమ్‌శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. గోపాలస్వామి నేడు 20 నుండి 24 వరకు అక్కడ జరిపిన దర్యాప్తులో యీ విషయం వెల్లడైనది.

శ్రీ గోపాలస్ దర్యాప్తు జరిపి సమర్పించిన నివేదికను మున్సిపల్ పరిపాలనాశాఖా మంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య నేడు అసెంబ్లీ బల్లపై ఉంచారు.

250 ఫైళ్ళు కనుపించడంలేదనేది కేవలం ఇండెక్స్ రిజిస్టర్ ఆధారంగా నిర్ణయించినదేనని శ్రీ గోపాలస్ నివేదికలో పేర్కొన్నారు. తిరుపతిదేవస్థానపు తిరిగి వచ్చినట్టు సుమారు 2 వందల ఫైళ్ళన్నీపోయినట్టు భావించారు. కార్యాలయంలోని వివిధ భాగాలలోనూ గాలించగా పోయాయనుకున్న ఫైళ్ళలో చాలా భాగం దొరికాయి కాని ఫైళ్ళు ఇండెంటింగ్ రెజిస్టర్‌లో నేడుండి పోయాయి. మరికొన్ని రికార్డు పేజీలో ఇతర ఫైళ్ళలోకలిసి పోయాయి.

ఆర్థిక స్తోమతనుబట్టి విద్యారాయితీలు ఇచ్చే విధానానికి సమర్థన

ద్రవ్య వినియోగం బిల్లులపై చర్చకు మంత్రి సమాధానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

ఆర్థిక సోమత ప్రాతిపదికగా విద్యార్థులకు విద్యా రాయితీలు ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు సమర్థించారు.

1965 సంవత్సరం ద్రవ్య వినియోగ బిల్లుపై అసెంబ్లీలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ, వెనుకబడిన జాతులకు చెందిన విద్యార్థులందరూ ఈ సూత్రపరంగా రాయితీలు అర్హులని కోడానికి పూర్వదృష్టాంతాలు లేవు 3) ఈ ప్రాంతంలోఉన్న గ్రామాలలో ఒకటి పూర్తిగా పరిశీలనా గ్రామంగావడం వల్ల పరిస్థితి మరింతక్లిష్టమైనది. (4) పరిశీలనా గ్రామంలో ఇదివరకు జరిగిన సర్వే కూడా ఏళ్ళక్రితం జరిగినది గనుక వ్రాతపనిలోను చెక్ చేసేటప్పుడు జరిగిన లోపాలను, ఆ తర్వాతజరిగినమార్పులను జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంటుంది.

తుది చెకింగ్‌పనే అధికారిని ఈ దిగువ విమర్శలు ఎదుర్కొనగలదని ఈ సందర్భంలో మంత్రి సభ్యులద్వష్టికి తెచ్చారు. (1) తెలంగాణాప్రాంతంలో ఇంతవరకు గ్రామగ్రామంగా ఇటువంటి ప్రత్యేక పద్ధతిలో సర్వేపని జరపడం ఇదే మొదటిసారి. (2) ఇటువంటి దర్యాప్తులలో కాగల నష్టాలనివృత్తిచేసుకోడానికి పూర్వదృష్టాంతాలు లేవు 3) ఈ ప్రాంతంలోఉన్న గ్రామాలలో ఒకటి పూర్తిగా పరిశీలనా గ్రామంగావడం వల్ల పరిస్థితి మరింతక్లిష్టమైనది. (4) పరిశీలనా గ్రామంలో ఇదివరకు జరిగిన సర్వే కూడా ఏళ్ళక్రితం జరిగినది గనుక వ్రాతపనిలోను చెక్ చేసేటప్పుడు జరిగిన లోపాలను, ఆ తర్వాతజరిగినమార్పులను జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంటుంది.

ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులను నియమించడానికి అవకాశాలు లేదని అయితే ఎస్. జి. వోల విజ్ఞాపనలను వేతనాల సంఘం పరిశీలిస్తుందని వేతనాల సంఘం పరిశీలనకు నివేదించవలసిన అంశాలను గురించి త్వరలోనే తుదినిర్ణయం గైకొనబడుతుందని అయన తెలియజేశారు.

ఆక్టర్స్ మార్చి 31(రాయిటర్) నిన్న ఇక్కడికి వచ్చిన చైనీ ప్రధాని చౌఎన్-లైనేడు ప్రెసిడెంట్ జెన్-జెల్లాతో చర్చలు జరిపారుఆఫ్రికా ఆసియా దేశాల మహాసభను గురించి ఆఫ్రోఆసియా సమస్యలను గురించి చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

పంచాంగం

గురువారం—ఏప్రిల్ 1

పంచాంగ్రి చాంద్రమాన క్రోధినామ సంవత్సర ఫాల్గుణ కృష్ణ చతుర్దశి ఉదయం గం॥ 7–58 నిం॥ వరకు తదుపరి అమావాస్య. ఉత్తరాభాద్ర రాత్రి గం॥ 3.58 నిం॥ వరకు తదుపరి రేవతి. వర్జ్యం మధ్యాహ్నం గం॥ 11–.9 నిం॥ నుండి గం॥ 12–50 నిం॥ వరకూ.

దినమంతయూ సాధారణముగా శుభముగాదు. ఉదయము ఆర్థిక వ్యవహారములకూ, క్రీడాంగణమునకూ సంగీత నాటక చలనచిత్ర సంబంధ విషయములకూ అనుకూలము గాదు.

మధ్యాహ్న పాయం తములు. కళా సంబంధ విషయములకూ, విహారంగ సభలకూ అనుకూలము.

వ్యాపారరంగము:– వెండి, మూసెలు సంగీతజ్ఞులు, స్టాకులు పేర్లు ధరపెరుగును. బంగారము ప్రతి, జనరల్ వారధర యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం 1 ఏప్రిల్ 65

వియత్నామ్ సంక్షోభం

సైగాన్ పట్టణం నడిబొడ్డులో ఉన్న అమెరికన్ రాయబారి కార్యాలయాన్ని "వియత్ కాంగ్ కమ్యూనిస్టు గెరిలాలు పేల్చివేయడంతో వియత్నామ్ సంక్షోభం కొత్త స్థాయి చేరుకుంది. ఈ సంఘటన తన ప్రతిష్ఠకు తీవ్రమైన అఘాతంగా అమెరికన్ ప్రభుత్వం తీసుకోవడం తథ్యం. వాషింగ్టన్ నుండి వెలువడే వార్తలు ఆ ధోరణిలోనే ఉన్నాయి. మిలిటరీ బలంలో అగ్రేసర రాజ్యమని పించుకుంటున్న అమెరికా యీ ఓటమిని, పరాభవాన్ని, దిగమింగి ఊరుకోగల్గడం కష్టం. అంతకన్న తీవ్రమైన ప్రతిచర్యతీసుకుని శత్రువుపై గట్టి దెబ్బతీస్తే తప్ప మొత్తం ఆగ్నేయాసియాలోనే తన పరువు పోతుందని అమెరికన్ ప్రభుత్వం భావిస్తుంది. వియత్నామ్‌లో అమెరికా అనుసరిస్తున్న విధానం గురించి ఉన్నత సాయిలో పునఃపరిశీలన అప్పుడే వాషింగ్‌టన్‌లో ప్రారంభమైంది.

మున్ముందు ఏమి జరుగుతుంది? ఉత్తరవియత్నామ్‌పై అమెరికన్ వైమానిక దాడులు యింకా తీవ్రతరం అవుతాయి. భీకర రూపం దాలుస్తాయి హనోయ్‌పైన దాడులు జరిగినా ఆశ్చర్యపడనక్కర లేదు. జరగకపోతే ఆశ్చర్యపడాలి. బలాబలాలు తేల్చుకునేందుకే ఉభయ పక్షాలూ నిశ్చయించినట్లు కనబడుతుంది. అమెరికా చూడబోతే బలవత్తరరాజ్యం. ఉత్తర వియత్నామ్ మిలిటరీ పాటవం ఎలాంటిదైనా, అది ఒంటరిగా లేదు. చైనామద్దతు పూర్తిగా ఉంది. అంచేత ఎవరూ వెనుదీయరు. ఈ సందర్భంలో న్యాయాన్యాయాలూ, అంతర్జాతీయ నైతిక సూత్రాలూ వల్లించడం నిష్ప్రయోజనం. మనం ఊరికే వాటిని వల్లించి శుష్కమైన సంతృప్తిని తెచ్చుకోవడంతప్ప వినిపించుకొనే వారెవరు? ఉత్తర, దక్షిణ వియత్నామ్‌లు రెండూ కేవలం పావులు. అసలు సంఘర్షణ చైనా – అమెరికాలమధ్య జరుగుతున్నది. దక్షిణ వియత్నామ్ నుండి అమెరికన్ ప్రాబల్యాన్ని తరిమివేస్తే ఆగ్నేయాసియాలో చైనాకు రాజమార్గం. ఆ సంగతి అమెరికన్లకు తెలుసు. అక్కడ తమ స్థావరాన్ని బలపరచి కమ్యూనిస్టు విస్తరణను అరికట్టకపోతే ఆగ్నేయాసియాను వదులుకోవలసివస్తుంది. యుద్ధరంగం విస్తరిల్లే ప్రమాదం ఉన్నా సరే, సంగతేమిటో తెల్సుకోవాలని అమెరికా నిశ్చయించింది. ఎవరినీ నిరోధించలేని దేశాలు నీతి బోధలు చేసి ఏంప్రయోజనం?

వియత్నామ్ కల్లోలం ఎలాంటి మలుపు తిరుగుతుందో ఊహించలేముగాని, చెలరేగిన అగ్ని విస్తరిల్లుతుందిగాని యిప్పట్లో చల్లారదని చెప్పవచ్చు. రష్యా చైనాలు అమెరికాను పోచ్చరిస్తున్నాయిగాని ప్రత్యక్షంగా రంగంలోకి ఎంతవరకూ దిగుతాయి? చైనాగనక భారీయెత్తున జోక్యం చేసుకుంటే చైనా భూభాగాన్ని సైతం బాంబు చేయవలసి వస్తుందని అమెరికా హెచ్చరించింది. మొదటిది జరిగితే రెండవది జరగకతప్పదు. చైనా నియంతలు ఎంతవరకు సాహసిస్తారనేది ప్రశ్న. చైనా ముష్కరులకు బలప్రదర్శనం తప్ప మరొక భాష అర్థంకాదు. వాన్ని నీతి ప్రవచనాలను ప్రవచించినా. ఆలంబనగా చేసుకున్నా, చివరకు ఆయుధబలమే అంతర్జాతీయ పరిణామాలను నిర్ణయిస్తుంది.

చైనా దురాక్రమణకు చవిచూసిన మనం—అనగా మన పాలకవర్గం, వియత్నామ్ పరిణామంపట్ల ఎటువంటి విధానాన్ని అవలంబించాలి? అనే ప్రశ్న ఎదురవుతున్నది. కేంద్ర నాయకత్వం కొన్ని పార్శ్విక విషయాలపట్ల తమ అవగాహన ఏమిటో స్పష్టపరుచుకోవాలి. 1) కమ్యూనిస్టు చైనా వల్ల ఆసియాకు ప్రమాదంఉన్నదా లేదా? 2) ఉంటే నిరోధించడంలో మనం వహించవలసిన పాత్ర ఏమిటి? భారతదేశాన్ని చైనాకమ్యూనిసుసామ్రాజ్య విస్తరణనుండి కాపాడాలా వద్దా? కాపాడాలంటే ఏంచెయ్యాలి? 3) చైనా సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొని పోరాడుతున్నశక్తులు పరోక్షంగా మనకు సహాయం చేస్తున్నట్లా లేదా?

పై అంశాలపట్ల స్పష్టమైన అభిప్రాయాలున్నాడు, కేంద్ర నాయకత్వానికి ఒక పాలసీ ఏర్పడుతుంది. అంతేగాని ఆకారం లేని ఆదర్శాలేవో వల్లించుకుంటూ ఆపదకు ఆదుకోలిగే స్నేహరాజ్యాలను విమర్శించి దూరంచేసుకుని తల్పుకు సేందు కేఉపయోగపడాలూ నిశ్చయించినట్లు కనబడుతుంది. అమెరికా చూడబోతే బలవత్తరరాజ్యం. ఉత్తర వియత్నామ్ మిలిటరీ పాటవం ఎలాంటిదైనా, అది ఒంటరిగా లేదు. చైనామద్దతు పూర్తిగా ఉంది. అంచేత ఎవరూ వెనుదీయరు. ఈ సందర్భంలో న్యాయాన్యాయాలూ, అంతర్జాతీయ నైతిక సూత్రాలూ వల్లించడం నిష్ప్రయోజనం. మనం ఊరికే వాటిని వల్లించి శుష్కమైన సంతృప్తిని తెచ్చుకోవడంతప్ప వినిపించుకొనే వారెవరు? ఉత్తర, దక్షిణ వియత్నామ్‌లు రెండూ కేవలం పావులు. అసలు సంఘర్షణ చైనా – అమెరికాలమధ్య జరుగుతున్నది. దక్షిణ వియత్నామ్ నుండి అమెరికన్ ప్రాబల్యాన్ని తరిమివేస్తే ఆగ్నేయాసియాలో చైనాకు రాజమార్గం. ఆ సంగతి అమెరికన్లకు తెలుసు. అక్కడ తమ స్థావరాన్ని బలపరచి కమ్యూనిస్టు విస్తరణను అరికట్టకపోతే ఆగ్నేయాసియాను వదులుకోవలసివస్తుంది. యుద్ధరంగం విస్తరిల్లే ప్రమాదం

రాజకీయ వ్యవహారాలు

అధిక ధరల బెడద - ఆర్థిక దుస్థితి

ప్రతి సంవత్సరాల గతం కన్నా ఈ నాటి టోకు ధరలను పరిశీలిస్తే 58 శాతం ఎక్కువని స్పష్టంగా తెలుస్తున్నది. టోకు ధరలే ఈ విధంగా ఉంటే యిక చిల్లర ధరల సంగతి యిట్టిదని ముక్కుమీద వున్నవని పరే చెప్పనవసరం లేదు. ప్రభుత్వం చెప్పే కారణం ప్రధానంగా ధాన్యం ఉత్పత్తి నాలుగు మిలియనుటన్నులు పెరిగిందని, గోధుమ సప్లయి గత సంవత్సరం కంటే దిగుమతి ఎక్కువగా జరిగినదని. అయితే దొంగ నిల్వలు చేసేవారివల్ల ఆహార ధాన్యాల విషయంలో అతిక్లిష్ట పరిస్థితి ఏర్పడినదని చెబుతున్నారు. ఆర్థికంగా గట్టి పునాది వుంటేగాని ఆర్థికంగా నిలదొక్కుకోవడం వ్యాపారస్థులకు అవసరమైనందున ఆర్థిక శాస్త్రజ్ఞుల అభిప్రాయాలు ఉత్పత్తి స్వేచ్ఛా వ్యాపారం ధరలను నిలకడగా, శాశ్వతంగా ఉంచుతాయిగాని, రేషనింగు, కంట్రోళ్ళు, లెవీలు, పర్మిట్లు, నిబంధనలు, అధిక పన్నుల వలన ధరలు ఎన్నటికీ నిలకడగా నిల్వవు. ప్రథమ పంచవర్ష ప్రణాళిక నుంచి కూడ మన ప్రభుత్వం కేంద్రీకృత ఆర్థిక దృక్పథాన్ని స్వీకరించింది. ద్రవ్యోల్బణం పెరిగింది. తత్ఫలితంగా ధరలు పెరుగుతున్నాయి డబ్బులాంటి వస్తువుల సంఖ్య పెరగడం రూపాయి విలువతగ్గిపోవడం. ప్రజలలో ఆందోళన రేగడం సంభవించుచున్నది.

ఆర్థికాభివృద్ధి-ధరలు

ఆర్థికాభివృద్ధి ద్విగుణీకృతం అవుతున్నకొద్దీ పెట్టుబడి పెరుగుతుంది. ఉత్పత్తి పెరుగుతుంది అందులవలన మెరుగైన సాధన సామగ్రి ధరలన్నీ పెరుగుతాయి ఒకొక్కప్పుడు ఒడుదుడుకులు ఏర్పడతాయి. సాధారణంగా ఉత్పత్తి ఖర్చులు పెరిగేటప్పటికి అందుకు సమంగా ధరలుకూడా అందుకుంటూ పెరుగుతూ వుంటాయి. నోట్ల కరెన్సీ సమృద్ధిగా జరుగుతుంటే, ఇన్ఫ్లేషన్ విలయతాండవంచేస్తుంది

ఈ ఆర్థిక పురోగమనంవలన ధరలు విపరీతంగా పెరిగిపోవుటకు మరొక అవకాశమున్నది. పెట్టుబడి ఉత్పత్తిదారునకు విని యోగదారునకు భాగించబడుతుంది. ఉత్పత్తిదారుని పెట్టుబడి వినియోగదారుని వస్తువుల డిమాండును పెంచుతుంది. అయితే వస్తువులో వెంటనే తేడాకన్పించదు అదే విధంగా వినియోగదారుని రంగంపెట్టుబడి. కొత్తగా నియమింపబడిన వారి డిమాండును సామాన్యంగా పెంచుతుంది కాని ఈ రంగం మన వ్యవసాయరంగం వలె డీలాపడిపోవుంటే ఈ పెట్టుబడి వస్తువులో నిమిత్తం లేకుండా వినియోగదారుని వస్తువుల డిమాండును పెంచుటకు అవకాశం ఎక్కువగా ఉంటుంది. మన ప్లానింగు మన శక్తినిబట్టి

యన్. యన్. రావు

వుండాలి. గాలిలో మేడలుకట్టుకుంటూ, శక్తిమించిన పెట్టుబడితో ప్రణాళికలు వెనుకుపోతుంటే విష పరిణామాలకు దారితీస్తాయని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. పరుగెత్తి పాలుత్రాగేకంటే నిలబడి నీళ్ళు త్రాగటమే మేలన్నట్లు నిదానంగా సర్వాంగీణమైనదిగా సర్వతోముఖాభివృద్ధి పథంలో మన ప్రణాళికలుండాలి. పెట్టుబడి కార్యక్రమం లోపభూయిష్ఠంగా వున్నందున అభివృద్ధి కూడా అదే రకముగా ఉన్నది.

పనికిమాలిన డబ్బు

ద్వితీయ ప్రణాళికను తయారు చేసినపుడు మన ప్రణాళికా సంఘం వారు గాని, మన ప్రభుత్వంగాని ఈ సమస్యను గురించి ఆలోచించినట్లులేదు పెట్టుబడి పురోభివృద్ధివే ధ్యేయంగా పెట్టుకొని ఉత్పత్తి పెరుగుతుందని ఆశించారు. కాని వాస్తవాలు అడియాసలైనాయి ఉత్పత్తి పెరగకపోగా ద్రవ్యోల్బణం మాత్రం పెరిగింది. కృత్రిమ ప్రణాళికలోపాలు తగ్గించుటకు ప్రయత్నాలు కొనసాగించారు. కాని అప్పటికా డబ్బంతా సర్క్యులేషన్‌లోనికిపోయింది అవకాశం లభించగానే అట్టి డబ్బు చేజిక్కించుకొన్న వారంతా స్వలాభం, స్వప్రయోజనాలకోసం వినియోగించుకోవటం జరిగింది. వాణిజ్య బ్యాంకుల పరపతి సౌకర్యములన్నా, దొంగ లాటుగా సంచరించిన గుప్తధనంవలనే వ్యాపారస్థులు చీటీ వ్యాపారాన్నిముమ్మరంగా సాగిస్తున్నారు అందుకుకారణం ఉత్పత్తిమీద ఆశమాయిమీ. తగిన కంట్రోలు లేదు. మనదేశానికి ప్రజాస్వామ్యంలో అచంచల విశ్వాసమున్నది. మనది మిశ్రమ ఆర్థికవిధానం దేశంలో ఉత్పత్తి సముదాయంలో 60 శాతం ప్రైవేటు వ్యక్తుల చేతులలోనే ఉన్నది. మనజాతి యావాయంలోని సగభాగం. వ్యవసాయ రంగంవల్లనే లభిస్తుంది ప్రధానంగా ఈ రంగంమీద కంట్రోలు సహించాలంటే పొరాదు విషయంకాదు ఇదలాది ఉత్పత్తిదారులమీద. పెద్ద పరిశ్రమలమీద పత్తనంవహించటం సులభసాధ్యమైనపనికాదు నేడు మన ప్రభుత్వం అనుసరిస్తున్నవిధానం అప్రస్తుతమైనదిగా అందు మూడు పంచవర్ష ప్రణాళికలుగడచిపోతున్నా మన వ్యవసాయరంగంలో ఎట్టి అభివృద్ధినిపాదించలేకపోయినాము.

ఏ వ్యాపారమైనను లాభపాటిగా ఉండాలంటే ఉత్పత్తి ఖర్చులు సాధ్యమైనంత తక్కువగా ఉండాలి. వ్యవసాయ పరిశ్రమవృద్ధి పొందాలంటే పంట పండించటానికి యయ్యే ఖర్చు సాధ్యమైనంత తగ్గాలి. పంటకు గిట్టుబాటైన ధర రావాలి. అప్పుడు గాని రైతు పరిస్థితి తొలగదు.

ఉత్పత్తి పెరగటంతో బాటు "మార్కెటుకు పంపదగినంత మిగులు" పెరగాలికదా. అది ఎందుకు పెరగలేదు. ఈ సంగతి గురించి ఆలోచించి దెవ్వరు? వ్యవసాయ రంగంలో "మార్కెటబుల్ సర్ప్లస్" అంటే.

(మిగతా 6 వ పేజీలో)

చైనా కుట్రదారులకు బురుండీలో శృంగభంగం

బురుండీలోచైనా రాయబార కార్యాలయం ఎలా ఏర్పాటై క్రమంగా విస్తృతమై దరిమిలా ఎలా నిర్వీర్యమైనదీ తెలుసుకొంటే ఆఫ్రికాఖండంలో చైనా తన ప్రాబల్యం పెంచుకోవడానికి ఎటువంటి దుష్టమైన రాజకీయ ఎత్తులు వేస్తున్నదో కుతంత్రాలు పన్నుతున్నదో అవగతం అవుతుంది

విదేశాలలో పెద్ద ఎత్తున ఏర్పాటైన దౌత్య కార్యాలయాల ద్వారా చైనా విద్రోహ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఆ దేశాలలో ప్రభుత్వోద్యోగులనూ, మామూలు ప్రజలనూ, సంస్థలనూ లంచాలుఇవ్వడంద్వారా, దుష్ప్రచారం ద్వారానూ లోబరచుకొని ప్రభుత్వ విరోధులుగా తయారు చేస్తుంది. అక్కడ స్థిరపడుతున్న జాతీయ ప్రభుత్వాలను కూలద్రోసే కల్లోల పరిస్థితి కల్పించి ఆ పరిస్థితులలో తమ ప్రాబల్యం పెంచుకోవడానికి చైనా ప్రయత్నిస్తున్నారు. నవ చైనా వార్తా సంస్థ విశేషరసిని చెప్పుకొన్నా కానోవియాంగ్ బురుండీలో ప్రముఖులకు పదవులో కానుకలు ఇచ్చి వారి మద్దతు సంపాదించి చైనాతో దౌత్య సంబంధాలు ఏర్పడడానికి రోహదం కల్పించాడు. ఇలా 1963 డిసెంబరులో బురుండీకి చైనాతో దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి.

1964 జనవరిలో ఒక చైనా అధికారి కొద్ది పాటి సిబ్బందితో అక్కడ దౌత్య కార్యాలయం ఏర్పాటు అయ్యింది జూన్ నాటికి చైనా రాయబారి దిగాడు 1964 అక్టోబరు వరకు రాయబార కార్యాలయ ఉద్యోగులసంఖ్య క్రమంగా రెండింతలు మూడింతలు అవుతూ వచ్చింది. దౌత్య వ్యవహారాలు చూడడానికి ఇంతపెద్ద సిబ్బంది అనవసరమని పలువురుఅనుకున్నప్పటికీ భావించడంకూడా జరిగింది. విదేశ దౌత్య కార్యాలయాలలో ఉద్యోగుల సంఖ్య పరిమితంగా ఉండాలని బురుండీ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. అక్కడ ఉన్న చైనా వారిలో ఎక్కువ మంది రాయబార కార్యాలయోద్యోగుల ఇండ్లలో పనిచేసే వౌకర్లని చైనా బురుండీ ప్రభుత్వాన్ని మభ్య పెట్టడానికి ప్రయత్నించింది.

ఇక అక్కడ నుంచి వారు రహస్య కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించారు. కాంగోలో తిరుగుబాటుదారులకూ, ర్వాండా "తుత్సి" జాతి శిశులకూ సహాయం చెయ్యడం బురుండీ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి విద్రోహ చర్యలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమంలో ముఖ్యమైనవి. కాంగోలో సమితి శాంతిసేనల కాలపరిమితి పూర్తి కావస్తున్న తరుణంలో జూన్ మాసంలో తిరుగుబాటుదారులకు చైనా వారి సహాయం మరీ ఎక్కువ అయింది. ఆ తర్వాత నెలలో ఈ సహాయం మరీ ఎక్కువ అయిన పలితంగానే రక్తపాతం, కల్లోల పరిస్థితి ఏర్పడింది 1964 జనవరిలో "టస్టీ"ల దాడులూ ఆ తర్వాత జరిగిన పోరాటాలలోకూడా చైనా మద్దతు ఉన్నదనీ వీరికి చైనాప్రభుత్వం దొంగచాటుగా శిక్షణఇచ్చి ఆయుధాలు ఇచ్చిందనీ అనుమానించడం జరిగింది ఆ తర్వాత అందిన సమాచారం బట్టి ఈ అనుమానాలు దృఢపడ్డాయి. ఫలితంగా చైనా దౌత్య కార్యాలయం "నిబంధనలు" బయట పడింది.

చైనా వారు ఈ దేశంలో కేవలం తమకు అనుకూలంగా ఉండే ఉద్యోగులనూ, వ్యక్తులనూ ఎన్నుకొని లంచాలు "కానుకలు" ఇచ్చి వశపరచుకొని వారి ద్వారానే దుష్ప్రచారం కొనసాగిస్తారు. బురుండీలో కార్మికసంఘ నాయకులకు చైనా వెంసెలా పెద్ద మొత్తం "సహాయం" చేసి తద్వారా బురుండీలో కార్మిక యువజన ఉద్యమాలను నిర్వహించింది. ఇంతకు ముందు బురుండీ ప్రధాని బుజంబరా చైనియుల చేతిలో కీలుబొమ్మ అయిన విషయం పార్లమెంటుకు తెలిసిరావడంతో 1964 జనవరి 7వ తేదీన క్రొత్త ప్రధాని నియమితులయ్యారు. సరిగ్గా ఒక వారం తర్వాత క్రొత్త ప్రధానిని విరోధులు హత్య చెయ్యడం జరిగింది. దాంతో బురుండీ చైనాతో దౌత్య సంబంధాలను పూర్తిగా తగ్గించేసారు.

నిజామాబాద్ పంచాయతీ అధికారుల సంఘం ఎన్నికలు

కామారెడ్డి, మార్చి 31

నిజామాబాద్ జిల్లాలోని వివరణాధికారులు, పంచాయతీల ఎగ్జిక్యూటివ్ అధికారులు ఇతర సిబ్బంది ఇటీవల శ్రీ డి. పి. హెచ్. వెంకటపతిరాజు అధ్యక్షతన సమావేశమై ఒక సంఘాన్ని స్థాపించారు.

ఈ సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ జిల్లా పంచాయతీ అధికారుల, డివిజనల్ పంచాయతీ అధికారుల సంఘానికి అనుబంధంచేయాలని నిర్ణయించారు.

ఈదిగువవారితో మాతన కార్యనిర్వాహకవర్గాన్ని ఏర్పాటుచేశారు. శ్రీయుతులు మహమ్మద్ గజనుద్దీన్ అధ్యక్షుడు మదనమోహన్ – ఉపాధ్యక్షుడు, హెచ్. వి. ఎస్ కుమార్ – కార్యదర్శి భీమశాంతం, కృష్ణమూర్తి, విశ్వనాథరావు వెంకటేశ్వరరావు కె. ఎస్. అప్పింగి కరి. కార్యనిర్వాహక సభ్యులు.

సిరిసిల్ల (జగిత్యాలలో) కాలేజీల ఏర్పాటు

వచ్చే విద్యాసంవత్సరం నాటికి పూర్తికావాలని అభ్యర్థన

కరీంనగరం మార్చి 31

కరీంనగరం జిల్లా స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం ఈ నెల 31 న సిరిసిల్లలో జరిగింది శ్రీ గోవర్ధన యాదవ్ అధ్యక్షత వహించారు.

జిల్లా కార్మిక శాఖాధికారులు తమ విధి నిర్వహణలో జాప్యంతో వ్యవహరిస్తున్నారని ఒక తీర్మానంలో ఫిర్యాదు చేశారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాలో కూడా అనవసర జాప్యం జరుగుతున్నదని కూడా ఫిర్యాదుచేశారు.

ఆర్. టి. సి. శాఖ ప్రయాణీకుల అవసరాలను తీర్చలేక పోతున్నదని, బస్సుల సంఖ్యను పెంచడం బస్సులను క్రమంగా నడపడం అవసరమనికోరారు.

జగిత్యాలలో పైన్యుకాలేజీ, సిరిసిల్లలో టెక్నికల్ కాలేజి ఏర్పాటు చేస్తున్నందుకు స్వతంత్రపార్టీ హర్షం తెలిపింది. వచ్చే విద్యాసంవత్సరం ఆరంభంనాటికి కాలేజీల ఏర్పాటు పూర్తికావాలని పార్టీ అభ్యర్థించింది.

నిజామాబాద్ జిల్లాలోని 60 పంచాయతీలలో పూర్తిగా పన్నుల వసూలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మార్చి 31

నిజామాబాద్ జిల్లాలోని సుమారు 61 పంచాయతీలలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్నులు పూర్తిగా వసూలైనాయని జిల్లా పంచాయతీ అధికారి శ్రీ వెంకటపతిరాజు ఇక్కడ చెప్పారు గత సంవత్సరాలలోకన్నా యీ యేడు అన్ని పంచాయతీలలోను పన్నువసూలు కార్యక్రమం చురుకుగా సాగినదని ఆయన చెప్పారు.

389 పంచాయతీలలో 1962-63 వరకు లెక్కలు ఆడిట్ చేయబడినవని ఆయన చెప్పారు. మిగిలిన పంచాయతీలలో ఆడిట్ జరుగుతోంది.

నిజామాబాద్‌లో 406 గ్రామపంచాయతీలు ఉన్నవని. ఇందులో బదింటిని పంచాయతీలుగా ప్రకటించారని ఆయన చెప్పారు. కొన్ని పంచాయతీలను కలిపి ఒక గ్రూప్ ఎగ్జిక్యూటివ్ అధికారిని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినదని. జిల్లాలో 126మంది గ్రూప్ ఎగ్జిక్యూటివ్ అధికారులనియామకానికి పత్రికా ప్రకటనలు పంపించడం జరిగినదని శ్రీ వెంకటపతిరాజు చెప్పారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

డిటెన్యూల కుటుంబాలకు అలవెన్సు; దోర్నిపాడులో పోలీసు కాల్పులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

నిర్బంధంలో ఉన్న వామపక్ష కమ్యూనిస్టులకు ఇతోధిక సౌకర్యాలు కలగచేయాలని నేడు అసెంబ్లీలో పక్షపక్ష సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంపై వచ్చిన అనేక అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రభుత్వం డిటెన్యూలకు అనుమతించబడిన అన్ని సౌకర్యాలు సమకూర్చుతున్నదని ప్రకటించారు.

డిటెన్యూలకు కుటుంబ భత్యం నిర్ణయించడానికి వారి కుటుంబ సభ్యుల అవసరాలను గురించి వివరాలను సేకరించుకొనుట పీలయినంత త్వరలో పూర్తిచేసి సిఫార్సులతో బాటు పంపించాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. కుటుంబభత్యం నిర్ణయించే విషయంలో ప్రభుత్వం నిర్బంధించిన వ్యక్తి, కుటుంబంలో ప్రధాన ఆర్జనాపరుడైన వ్యక్తియేనా ఈ వ్యక్తి నిర్బంధంవల్ల కుటుంబ పోషణకి ఆటంకం ఏర్పడిందా అనేవిషయాలను పరిశీలిస్తుందని ఆయన చెప్పారు

రాష్ట్రంలోని వివిధ జైళ్ళలో మొత్తం 160 మంది వామపక్ష కమ్యూనిస్టులు నిర్బంధంలో వున్నారని వీరిలో 81 మంది రాజమండ్రి సెంట్రల్ జైలులో, 16 మంది విశాఖపట్టణం సెంట్రల్ జైలులో 31 మంది హైదరాబాద్ సెంట్రల్ జైలులో, 6 గురు వరంగల్ సెంట్రల్ జైలులో, 26 గురు సికింద్రాబాద్ జైలులో నిర్బంధింపబడినవారని, శ్రీ సర్వేశ్వరరావు అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు.

డిటెన్యూలకు 3 రోజుకు తలకు రూపాయల 50 పైసల ఖర్చుకు మించకుండా వారు కోరిన ఆహారం సరఫరా చేయబడుతున్నదని ఆయన తెలియజేశారు

కుటుంబభత్యం కొరకు డిటెన్యూలు వారి కుటుంబ సభ్యులు వ్యక్తిగతంగా చాలుచేసిన దరఖాస్తులు పరిశీలింపబడుతున్నవని దరఖాస్తుదారుల స్థితిగతులను పరిశీలించి చేసువేరుగా ఉత్తర్వులు జారీ చేయబడతాయని ఆయనఅన్నారు.

దోర్నిపాడు కాల్పులు

గత సంవత్సరం డిసెంబర్ 1వ తేదీ నాడు యెర్రాయపాలెం దోర్నిపాడులో పోలీసులు జరిపిన కాల్పులలో ప్రజలలో ఇరువురు మరణించారని, ఒకరు గాయపడ్డారనీ, ఒక పోలీసు కానిస్టేబుల్ కూడా గాయపడ్డాడని శాసనసభ్యుడు ప్రయోగించలేదని' శ్రీ వజ్రవేలుచెట్టి అడిగిన ప్రశ్నకుసమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు.

వసతిశాలల పెంపులు, ఆహారాల పెంపులుగల శాఖల నిర్వహణకి జాయింట్ స్టాఫ్ సిఫార్సు చేసినట్లుగా 7 రోజులు సర్వే తీసుకొని 7 రోజుల ప్రత్యేక క్యాలెండర్ తీసుకు మంజూరుచేస్తూ ప్రభుత్వం 1965 సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీన ఉత్తర్వులు జారీచేసిందని. శ్రీ సర్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్య మంత్రి తెలియజేశారు.

1964 సంవత్సరం మే నెలాఖరు నాటికి రాష్ట్రంలో బొగ్గుగనుల వద్ద 173167 టన్నుల బొగ్గు నిల్వయున్నదని పి. సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు

ఆకస్మికంగా మంటలు చెలరేగటం వల్ల రామగుండంలో కొంత బొగ్గు నష్టపడిందని ఆ తరువాత బొగ్గు నిల్వలను వేరువేరు కుప్పలుగా చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.

చక్కెర ఫ్యాక్టరీలలో మూతపడిన మూతపడ్డ యూనిట్లు తెరవడం మొలాసిస్ ధరలు, కేంద్రప్రభుత్వం జారీ చేసిన మొలాసిస్ కంట్రోల్ ఆర్డర్ కింద నిర్ణయించబడినవి వీటి మొలాసిస్ నుండి ఉత్పత్తి చేయబడుతున్న పవర్ ఆల్కహాల్ అనేక పరిశ్రమలలో ఉపయోగపడుతుండడం ఈ పవర్ ఆల్కహాల్‌కు కూడా కంట్రోళ్లే ధర నిర్ణయించబడిందనీ రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు

పాల్వంచలో ఎరువుల ఫ్యాక్టరీకై స్థలమును పర్యవేక్షణ చేయటానికి సింగరేణి కాలరీస్ కంపెనీ మేనేజ్ మెంటు కొంత సొమ్ము వ్యయం చేసిందని. ఇది పెద్ద మొత్తం కానందున ప్రత్యేకంగా లెక్కలు వాయటంగాని ప్రభుత్వం నుండి యీ మొత్తాన్ని కోరడంగాని జరుగలేదని పి. సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు.

రాష్ట్రంలో చర్మపరిశ్రమలు

1963 సంవత్సరంలో రాష్ట్రంలో చర్మపరిశ్రమలపై ప్రారంభింపబడలేదని ఈ పరిశ్రమలో పాల్గొనేవారు సహాయానికై పథకం చర్యలు తీసుకున్నదనీ 1963–64 సంవత్సరంలో ఈ పరిశ్రమకు 46300 రూపాయల రుణం. 79108 రూపాయల గ్రాంటు మంజూరు చేయబడిందని శ్రీ ఎ. పి. సత్యనారాయణ రాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పరిశ్రమమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తెలియజేశారు.

చర్మంతో తయారుచేయబడిన వస్తువులు రాష్ట్రంనుండి సరాసరి ఎగుమతి చేయబడటంలేదనీ అయితే ఒకమోతాదు వరకు పదునుచేయబడిన చర్మాలుమదాసుకుపంపబడుతున్నాయనీ కాచర్మాలనుండి ఉత్తమశ్రేణి చర్మాలను ఎన్నికచేసి అక్కడినుండి విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నాయని మంత్రి తెలియజేశారు

హైదరాబాద్‌లో కిలామెడిస్కానియా మాధ్యమిక పాఠశాలకు సరాసరి చేయబడుతున్న "ఇరి" పాలపొడి దుర్వినియోగం చేయబడుతున్నదని ప్రభుత్వానికి ఫిర్యాదులేయబడిందని అందుకు సంబంధించిన ఉపాధ్యాయునిపై జిల్లా విద్యాశాఖాధికారి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నారని కానిలాల్ గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకుసమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు.

సదాశివపేటవద్ద లారీప్రమాదంలో ఏడుగురికి గాయాలు

సదాశివపేట, మార్చి 31

గత ఆదివారంనాడు ఇక్కడికి 3 మైళ్ళ దూరంలో ఒక కల్లు లారీబోల్తా పడటంవల్ల ఏడుగురు వ్యక్తులుతీవ్రంగా గాయపడ్డారు, వీరిలో ఐదుగురుస్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

రంగస్థల నటుడు కోటేశ్వరరావుకు సన్మానం

గుంటూరు, మార్చి 31 (వ్యా.వి)

ప్రముఖ రంగస్థల హాస్యనటులు శ్రీ పవరం కోటేశ్వరరావుకు సినీకళాకారుల సంఘమిచ్చే యీ సమాన్యాన జరిగిన బహిరంగసభలో మన సన్మానం జరిగినది. శ్రీ ఎస్. అంకమ్మ, మునిసిపల్ వైస్ చైర్మన్ సభాధ్యక్షత వహించారు సమితి ప్రధాన శ్రీ క్రొత్త నాగేశ్వరరావు స్వాగతవచనాలు పలికారు

శ్రీయుతులు పి. గవరయ్యపంతులు (ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యదర్శి) శ్రీ కోటేశ్వరరావు హాస్య పోషణాచాతుర్య విశేషాలను గూర్చి వివరించి, ఆయనను పుష్పమాలాలంకృతులనుగాంచిన వెండి టాంటి బహూకరించారు శ్రీయుతులు ఎస్ వి యల్. నరసింహారావు జి. కృష్ణమోహన్ (ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్సు అసోసియేషన్ అధ్యక్షులు కె బసివిరెడ్డి ప్రభృతులు శ్రీ కోటేశ్వరరావును ప్రశంసించారు

తమను గూర్చి పలికిన ప్రశంసావాక్యాలకు

సెంట్రల్ అండ్ వెస్టర్న్ రైల్వే

రైలు ప్రయాణీకుల రేట్లలో సరుకుల రవాణా రేట్లలో 1-4-1965 నుండి అమలుకు రానున్న మార్పులు

1965 ఏప్రిల్ 1వ తేదీనుండి అమలులోకి వచ్చే విధంగా ప్రయాణీకుల రేట్లు సరుకుల రవాణా రేట్లు ఈ క్రింది విధంగా సవరించబడినవి.

ఎ. ప్రయాణీకులు

(I) 50 కిలోమీటర్ల దూరం వరకు మూడవ తరగతి (సాధారణ) చార్జీలు

6 కిలోమీటర్ల వరకు ప్రస్తుత చార్జీలలో మార్పు ఉండదు 6కిలోమీటర్లు 50కిలోమీటర్ల మధ్యగల దూరం ప్రయాణానికి 1నుండి 5పైసల వరకు పెరుగుదల ఉంటుంది 15కిలోమీటర్ల వరకు గరిష్ఠ పెరుగుదల 2పైసలు. 50కిలోమీటర్ల వరకు గరిష్ఠ పెరుగుదల 6పైసలు మాత్రమే.

(II) 50కిలోమీటరను దాటిన ప్రయాణానికి అన్ని తరగతుల ప్రయాణీకుల చార్జీలు

ప్రస్తుత ప్రయాణీకుల చార్జీలో చాదాపు 10శాతం పెరుగుతుంది దూర ప్రయాణం చేసే ప్రయాణీకులపై భారంతగ్గించే లక్ష్యంతో 10శాతం పెరుగుదల 8వందల కిలోమీటర్ల దూరం ప్రయాణంచేసే రెండవ తరగతి, మూడవ తరగతి ప్రయాణీకులు మూడవ తరగతి ఏర్ కండిషన్డ్ చెయిల్ చార్జీ వరకు పరిమితం చేయబడింది దూర ప్రయాణీకులు క్రమంగా ఈ పెరుగుదల శాతం చాదాపు ఈ క్రింది విధంగా ఉంటుంది. చేయి కిలోమీటరకు 8.2 శాతం 1500 కిలోమీటర్లకు 5 8శాతం, 3వేల కిలోమీటర్లకు 3శాతం మొదటితరగతి ప్రయాణీకులకు ఈ పదిశాతం పెరుగుదల వేయి కిలోమీటర్ల వరకు 5 కండిషన్డ్ తరగతి చార్జికి 12వందల కిలోమీటర్ల వరకు పరిస్తుంది ఆ తరువాత ప్రయాణానికి ఈ పెరుగుదలలో క్రమంగా తగ్గింపు ఉంటుంది.

మూడవ తరగతి (సాధారణ) ప్రయాణ విషయంలో గరిష్ఠ పెరుగుదల రు. 1-70పైసలు మూడవతరగతి (మెయిల్) విషయంలో గరిష్ఠ పెరుగుదల 2రూపాయలు, రెండవ తరగతి (మెయిల్ విషయంలో 3-60 పైసలు. మొదటి తరగతి విషయంలో గరిష్ఠ పెరుగుదల రు. 7-25పైసలు ఉంటుంది.

సీజన్ టికెట్ చార్జీలు

బొంబాయి సబర్బన్ సెక్షన్‌పై సీజన్ టికెట్లపై ఏ విధమైన సాధారణ పెరుగుదల ఉండదు. బొంబాయి మరియు ప్రాంతాల సీజన్ టికెట్ల రాజ్ లలోగల వ్యత్యాసాలను లోపాలను తొలగించడానికి కొంత స్వల్పమైన పెరుగుదల చేయబడుతుంది.

(ఏ) మూడవ తరగతి సీజన్ టికెట్లు

నెలవారి సీజన్ టికెట్లపై 60 పైసలకు మించనివిధంగా బొంబాయి బర్మన్ సెక్షన్‌లోని ప్రస్తుత చార్జీపై 10 శాతం పెరుగుదల ఉంటుంది. మూడవ తరగతి నెలవారి సీజన్ టికెట్ల ప్రస్తుత కనీస చార్జీ రూ 1 75 2 రూపాయలకు పెంచడం జరిగింది

(బి) మొదటి తరగతి సీజన్ టికెట్లు

ఈ తరగతి విషయంలో సీజన్ టికెట్ల చార్జీలలో ఏ విధమైన మార్పులేదు మొదటి తరగతి నెలవారి సీజన్ టికెట్ల ప్రస్తుత చార్జీ రూ 4 20 పైసలను రూ 4-50 పైసలకు పెంచడం జరిగింది.

(బి) ఇతర కోచింగ్ ట్రాఫిక్

I లగ్గేజి

పార్సల్ ట్రాఫిక్ పద్ధతిపై లేగ్గేజ్ ట్రాఫిక్‌పై కూడా పది శాతం అనుబంధ ఫైట్ చార్జీ విధించబడుతుంది.

II తాజావళు

తాజావళ్ళపై పార్సల్ రేట్లలో వాల్లవంతు మాత్రమే చార్జీ విధించబడుతున్నది. ఈ చార్జీని పార్సల్ రేట్లలో సగానికి పెంచబడుతుంది. కూరగాయలపై అనుబంధ చార్జీల విషయంలో ఇస్తున్న ప్రస్తుత మినహాయింపును తాజావళ్ళ విషయంలో కూడా వర్తింప జేయబడుతుంది

(సి) గూడ్సు ట్రాఫిక్

I కొన్ని ఎన్నిక చేయబడిన క్లాసిఫికేషన్లలో పెరుగుదల

ఇనుము ఉక్కు సిమెంటు, రాయి, మన్నపురాళ్లు, ముడి ఖనిజాలు, కలప కంకర జిప్సం బూడిద, ఇటుకలు, రసాయనిక ఎరువులు బిడిబిస్ బొగ్గు పిండి వేసిన తెలకపిండి, ప్రత్తిగింజలు, యస్. ఓ. సి మట్టి, మొలాసెస్, షుగర్ మిల్లు ఖండపారి మొలాసెస్ కాదు) కాగితం-అట్టల తయారీకి కావలసిన ముడి సామగ్రి (పేపర్ మిల్లు లేక స్టార్‌బోర్డు మిల్లుకు బుక్ చేయబడినప్పుడు మాత్రమే-డివిజన్ బి పార్ట్ పేపర్ క్రాఫ్ట్, ఇమక ట్యూన్ సామగ్రి యస్. టి సి అవగాచళ్ళాలు పదును చేయడానికి ఉపయోగించే రెట్టు రెరడు, అకులు పక్కలు, పళ్ళు మొదలగు తక్కువ రేటు చేయబడిన సామగ్రియొక్క ప్రస్తుత క్లాసిఫికేషన్ పెందడంద్వారా 4 నుండి 7 శాతంవరకు రేటు పెంచబడుతుంది

కిరసనాయిలు, ప్యారాఫిన్ ఆయిల్ మినహా ఇతర ప్రమాద రహితమైన పెట్రోలియం ఉత్పత్తులపై 8 శాతం పెంచబడుతుంది, హార్ట్ కోక్‌పై ప్రస్తుత చార్జీలపై 10 శాతం పెరుగుదల ఉంటుంది

II కొన్ని అధికచార్జీలుగల సామగ్రుల క్లాసిఫికేషన్‌లో తగ్గింపు

ప్రస్తుతం 105-బి క్లాసు, 140-బి క్లాసులమధ్య క్లాసిఫికేషన్ చేయబడిన అధిక చార్జీలు నిర్ణయించబడిన వస్తువులయిన తివాచీలు, రగులు, ఫ్లోర్ మాట్స్, యస్. ఓ. సి కేయాకు, కర్టరీ, పాలపొడి, నిక్కెల్ వస్తువులు, స్టెయిన్ లెస్ స్టీల్ సామగ్రి, స్టేషనరీ యస్. ఓ. సి, కన్ఫెక్షనరీ చర్మంతో తయారు చేయబడిన వస్తువులు యస్. ఓ. సి, మూత వేయబడి వ్యాగన్లలోగల మోటారు బండ్లు మెడికల్ స్టోర్స్ యస్. ఓ. సి, పేలుడు గుణంలేని రసాయనిక పదార్థాలు యస్. ఓ. సి ఆయిల్-డివిజన్-బి, హూపరిసిల్క్, పీస్ గూడ్స్, సిల్కు-రేడియో గడియారాల క్లాసిఫికేషన్‌లో తగ్గింపు జరుగుతుంది. పీస్ గూడ్స్, పుల్ ప్రెస్డ్ కాటన్ యొక్క క్లాసిఫికేషన్‌లో తగ్గింపుద్వారా చార్జీలలో 16 నుండి 18 శాతం వరకు తగ్గింపు జరుగుతుంది పుల్ ప్రెస్డ్ కాటన్ విషయంలో 19 శాతం, పీస్ గూడ్సు విషయంలో 22 శాతం.

అనుబంధ చార్జీలు

(ఏ) ప్రస్తుతం గూడ్స్ ట్రాఫిక్‌పై విధించబడుతున్న అనుబంధ చార్జీ లేనిక్ రేట్లలో కలిపివేయబడుతుంది. కాబట్టి ఇకముందు ప్రత్యేకంగా విధించబడదు. ఈ క్రింద తెలియజేయబడిన సందర్భాలలో మాత్రం అనుబంధ చార్జీల ప్రత్యేక విధింపు కొనసాగించబడుతుంది.

(1) పశువులు, తదితర జంతువులు రవాణా

2) వెడింగ్ చార్జీలు, మంటింగ్ చార్జీలు, ఒకే స్టేషన్ ప్రాంతంలో ఒక సైడింగ్ నుండి మరొక సైడింగ్‌కు తరలించడం.

(3) పోర్టు ట్రస్టు రైల్వేలలో స్థానికంగా సరుకులు తొలగించి తరలించే చార్జీలు.

(4) యస్. యస్. యల్. రైల్వే, వి. కె, బి కె, బి డి.ఆర్. రైల్వేలు మినహా మిగతా అన్ని ప్రభుత్వేతర రైల్వేలపై బుక్ చేయబడిన సామగ్రి రవాణా చార్జీలు

IV ప్రస్తుతం అమల్లో వున్న స్టేషన్ నుండి స్టేషన్‌కు చార్జీలలో అనుబంధ చార్జీలను కలిపివేస్తూ సవరించబడగలవు

V చిన్న కన్సయిన్ మెంట్లపై సర్చార్జి

చిన్న కన్సయిన్ మెంట్లపై 20శాతం సర్చార్జి ఈ క్రింద చూపబడినవిధంగా వర్తింపజేయబడుతుంది

(ఏ) "ఏ" స్కేలు రేట్లు చార్జి చేయబడు సామగ్రి
10 క్వింటాళ్ళకు తక్కువ బరువుగల సామగ్రిపై మాత్రమే

(బి) "బి" స్కేలు రేట్లు చార్జిచేయబడు సామగ్రి
4 క్వింటాళ్ళకు తక్కువ బరువుగల సామగ్రిపై మాత్రమే.

VI "స్మాల్స్" కన్సయిన్ మెంటకు కనీస చార్జీలు

ఈ కన్సయిన్ మెంట్లపై విధిస్తున్న రూ 1-60 పైసల కనీసచార్జీ 2 రూపాయలకు పెంచబడింది.

దక్షిణ వియత్నామ్‌లో మూడు అమెరికన్ హెలికాప్టర్ల కూల్చివేత

సైగాన్, మార్చి 31 (రాయిటర్)

సైగాన్‌కు ఈ శాన్యదిశలోమమారు 350 మైళ్ళ దూరానగల వియత్ కాంగ్ గెరిల్లాల ప్రాంతానికి సైనికులను విమానాలలో తరలిస్తుండగా అమెరికాకు చెందిన మూడు హెలికాప్టర్లను కమ్యూనిస్టు గెరిల్లాలు కూల్చివేశారు. కనీసం ఇద్దరైనా అమెరికన్ పైలట్లు మరణించి ఉంటారని భావిస్తున్నారు.

ఇదిఇలా ఉండగా సైగాన్‌కు ఈశాన్యదిశన 50 మైళ్ళ దూరానగల అడవులలోని గెరిల్లా కంచుకోటపై అమెరికా దక్షిణవియత్నామ్‌లకు చెందిన వంద విమానాలు దాడిచేసి నిప్పుపెట్టి ఆ స్థావరాన్ని ధ్వంసంచేసినట్లు ప్రభుత్వ వర్గాలవారు తెలిపారు.

సైగాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై బాంబు ప్రయోగించిన సంఘటనలో మృతులసంఖ్య 218 పెరిగినది.

మరి 20 హెలికాప్టర్లపై కూడా వియత్‌కాంగ్ గెరిల్లాల కాల్పులు జరిపినట్టు అమెరికా సైనికవర్గాలవారు అన్నారు. బాంబాంగ్‌కు ఇది 30 నుండి 35మైళ్ళ దూరంలో ఉన్నది

ఈ ప్రాంతంలో రెండు వేలమంది వరకూ సైనికులు ఉన్నారు. వియత్కాంగ్ గెరిల్లాలతో ఇటీవల జరిగిన సంఘర్షణలలోకెల్లా ఇది పెద్దది.

భారత్ సేవక్ సమాజ్ ఆఫీసులకు తక్కువ అద్దెకు ప్రభుత్వ వసతి

పార్లమెంటులో మంత్రి సమర్ధన

న్యూఢిల్లీ, మార్చి 31 (పి.టి.ఐ)

భారత్ సేవక్ సమాజ్ కార్యాలయాలకు అద్దెలేకుండాను లేక నామమాత్రపు అద్దెకైన వసతి కల్పించడాన్ని వసతి గృహవసతి శాఖా మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా నేడు సమర్థించారు. సమాజ ప్రయోజనాలకోసం యీ సంస్థకు సేవ చేస్తున్నదని అందువల్ల యిది సమంజసమేనని ఆయన అన్నారు.

శ్రీ ఎం.పి. భార్గవ ప్రశ్నకు సమాధానంచెబుతూ ప్రభుత్వ వసతి కేటాయించిన కేంద్ర అధికార సంస్థలలోను 48 సంస్థలనుండి మార్కెట్ రేటు ప్రకారం అద్దె వసూలుచేయడం జరుగుతున్నదని ఆయన అన్నారు. అద్దె తగ్గింపు విషయంలో మంత్రుల స్థాయిలో నిర్ణయాలు చేయకోవడం జరిగిందని మంత్రి చెప్పారు.

భారత్ సేవక్ సమాజ్ పైప్రేటు కాంట్రాక్టర్ల వలె భవనాల నిర్మాణాలు కాంట్రాక్ట్ చేస్తున్నప్పటికి, వచ్చిన లాభాలను తిరిగి ప్రజా శ్రేయస్సుకొరకే వినియోగిస్తున్నదని అందువల్ల యీ సంస్థను ప్రైవేటు కాంట్రాక్టర్లతో పోల్చడం సరికాదని మంత్రి అన్నారు.

ఫిర్యాదుల విచారణకు ప్రత్యేకాధికారిని నియమించే సూచన

న్యూఢిల్లీ, మార్చి 31 (పి.టి.ఐ)

ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించి వాటిని నివారించడానికి గాను ప్రత్యేకాధికారినినియమించాలని ప్రభుత్వం యోచిస్తున్నది

నేడు లోకసభలో హోంశాఖాసెక్రటరీ మంత్రి శ్రీ యల్. బాహ్ శ్రీవి. సిబిరువా తదితరులకు పై విషయం తెలిపారు కమిషనర్ హోదాలో ఉండే ఈ ప్రత్యేకాధికారి వారి విధులు సంబంధించిన వివరాలపై కూడా పరిశీలన జరుగుతున్నదనీ, పరిపాలనలో జాప్యం గురించి ప్రజలు చేసే ఫిర్యాదులపై చర్య గైకొనడానికి ఒక శాఖను ఏర్పాటు చేయడమే ఈపదవి సృష్టించడంలో ప్రధానోద్దేశమని మంత్రి వివరించారు.

ఆముదాలు మరి9రకాల వస్తువులలో కంట్రోల్సు వ్యాపారం నిషేదం

న్యూఢిల్లి మార్చి 31 (పి.టి.ఐ)

ఆముదపు గానుకపిండి మరి 9రకాల వస్తువులలో నిర్దిష్ట కంట్రోల్సు వ్యాపారాన్ని దేశవ్యాప్తంగా నిషేదించడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది.

వాణిజ్య వ్యాపార మార్కెట్ కమిషన్‌తో సంప్రదించిన అనంతరం ఈ విధంగా నిర్ణయం గైకొన్నట్లు వాణిజ్య మంత్రిత్వశాఖ జారీ చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. నిర్దిష్ట కంట్రోల్సు వ్యాపారం పేరుకోల్పోయి ఆముదాలు పప్పులు, తైలం మొదలైన వస్తువులలో అక్రమంగా వాయిదావ్యాపారంపాగడం ఈచర్య గైకొనడానికి కారణమని వివరించారు.

బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వల నేరాలపై రాష్ట్రంలో 458 కేసులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

రాష్ట్రంలో ఆహార ధాన్యాలను అక్రమంగా నిల్వ చేసిన లేక బ్లాక్ మార్కెట్ చేసిన వారిపై రహస్యపోలీస్ విభాగం వారు మొత్తం 415 కేసులు దాఖలుచేసినట్టు వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో తెలిపారు.

వీటిలో 205 కేసులలో శిక్షలుపడ్డాయని, 109 కేసులు విచారణలో ఉన్నాయనీ, మరి 89 కేసులపై దర్యాప్తు జరుగుతున్నదని ఆయన తెలిపారు

సివిల్ సప్లైస్ శాఖవారు 43 కేసులు పట్టగా 15 కేసులలో నిందితులకు శిక్షలు పడ్డాయనీ మరి29 కేసులుదర్యాప్తులో ఉన్నాయనీ ఆయన తెలిపారు.

రంగాపూర్ బ్రిడ్జినుండి కర్నూలు వరకూ కలరోడ్డుకు తారుచేసే కార్యక్రమాన్ని జాగ్రత్తపరిచాలకలో చేపట్టడం జరుగుతుందని శ్రీ ఎ. నీలారామారెడ్డి ప్రశ్నకు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలిపారు.

హ్యూమ్‌కు విల్సన్ సవాలు

లండన్, మార్చి 31 (రాయిటర్)

1956 సంవత్సరంలో ఈజిప్టుపై దాడి జరిగినప్పుడు బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు ఇజ్రాయిల్‌తో కలిసి కుట్ర చేసినదీ లేనిదీ సూటిగా చెప్పవలసిందిగా ప్రధాని హెరాల్డ్ విల్సన్ కన్సర్వేటివ్ పార్టీ నాయకుడు సర్ ఆలెన్ డగ్లస్ హ్యూమ్‌ను, బితరి ప్రతిపక్ష సభ్యులను సవాలు చేశారు.

కెనడా దేశస్థుడు టిలెస్ రాబర్ట్ సన్ రచించిన "కైరోసిస్" అనే పుస్తకం గురించి కామన్స్ సభలో ఆయనను ప్రశ్నించారు. పుస్తకం బాగుందని అతే అందులో వ్రాసిన విషయాలను గురించి నిజానిజాలను పూర్వకన్సర్వేటివ్ మంత్రులు స్పష్టం చేయవలసి ఉంటుందని విల్సన్ కోరారు.

హానోవర్ పారిశ్రామిక ప్రదర్శనలోతొలిసారిగా భారత వస్తువులు

న్యూఢిల్లి, మార్చి 31

ఏప్రిల్ 4 వ తేదీ నుండి మే 2వ తేదీ వరకూ హానోవర్‌లో జరగనున్న పారిశ్రామిక ప్రదర్శనలో భారత పారిశ్రామిక సంస్థలు తొలిసారిగాతమ వస్తువులను ప్రదర్శిస్తాయి.

ప్రభుత్వ, పైవేటు రంగాలకు చెందిన సంస్థలు 20కి పైగా దీనిలో పాల్గొంటాయి సికింద్రాబాద్‌లోని ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీ కూడా ఈ సంస్థలలో ఉన్నది.

రాష్ట్రంలో బందిపోటు ముఠాల పట్టివేత

హైదరాబాద్, మార్చి 31 (పి. టి. ఐ)

మహారాష్ట్ర, మైసూర్ రాష్ట్రాలలో ఉంటూ వివిధ రాష్ట్రాలలో దోపిడీలుచేసే ఆరు బందిపోటు ముఠాలను "స్థానిక బందిపోటు ముఠాల నూ 1964లో రాష్ట్ర పోలీసులు పట్టుకొని ప్రాసిక్యూట్ చేసారని నేడు ఇక్కడపోలీసు అధికారులు చేసిన ప్రకటనద్వారా తెలుస్తున్నది.

కొలనీ ఇండవు లోని రవాణ్య స్థావరంపై గత శనివారంరాత్రి దాడిచేసి అంతర్ రాష్ట్రీయ ముఠాకు చెందిన ముగ్గురిని అరెస్టు చేసినట్టు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

లలితకళా అకాడమీ చిత్రకళా ప్రదర్శనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ ఏర్పాటు చేసిన నాలుగవ వార్షిక చిత్రకళా ప్రదర్శనం ఆధునిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రత్యేకంగా పేర్కొనవలసిన అంశం ఇక్కడి ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో ఈ ప్రదర్శనకు రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

రాష్ట్రానికి చెందిన 64 మంది చిత్రకారులు రచించిన 67 వర్ణ, రేఖా చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. ఇందులో 10 కళా ఖండాలకు మూడేసి వందల రూపాయల వంతున అవార్డులు ఇవ్వడానికి నిర్ణయించారు.

అవార్డులకు నిర్ణయించిన కళా ఖండాలు ఈ క్రింద పేర్కొన్న చిత్రకారులకు చెందినవి. శ్రీయుతులు బద్రి నారాయణ, ఎం.ఎస్. చారి, యం. కృష్ణమూర్తి, వి. మధుసూదనరావు, ఉస్మాన్ సిద్దిక్, రెడ్డప్ప నాయుడు, పి.టి. రెడ్డి, సూర్యప్రకాశ్, తాహిర్ అహమ్మద్, జైనాబ్ రజ్వీ.

లలితకళా అకాడమీ అధ్యక్షుడు శ్రీ యస్. వరోత్తమరెడ్డి ప్రారంభంలో అతిథులకు స్వాగతం చెప్పారు.

ఏప్రిల్ 8వ తేదీ వరకు ఈ ప్రదర్శనం జరుగుతుంది.

కూచ్ సరిహద్దు ప్రాంతాలలో సందర్శన

అహమ్మదాబాదు మార్చి 31 పి.టిఐ

కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా గుజరాత్ రాష్ట్రంలోని కూచ్ సరిహద్దు ప్రాంతంలో పర్యటించిన అనంతరం నేటిరాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతాతో పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఫిరోజ్ అలీ శ్రీనందా వెంట వున్నారు.

శ్రీ నందాగతరాత్రి ఢిల్లి నుండిఇక్కడకు వచ్చారు. భారత పాక్ సరిహద్దులోని పరిస్థితిని ప్రయత్నంగా పరిశీలించడానికి ఆయన కచ్ జిల్లా వెళ్ళారు.

సరిహద్దునుండి వచ్చిన సంధాన పత్రికా ప్రతినిధులతో మాట్లాడ టానికి నిరాకరించారు ఆయన రేపు ఢిల్లీ వెడతారు

'ఇంగ్లీషు వాచకానికి శాసనం చేయాలని కేంద్రం సూచించలేదు'

లోక్ సభలో శ్రీ హోతీ ప్రకటన

మాడ్రిడ్, మార్చి 31 (పి. టి. ఐ)

ఇంగ్లీషు బోధనపొగిపునకు శాసనం చేయవలసినదిగా హిందీ మాట్లాడే రాష్ట్రాలకు కేంద్రం సూచించినదనే మాట పరిశీలనదని హోమ్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జె. ఎల్. హోతీ నేడు లోక్ సభలో ఖండించారు.

ఇంగ్లీషును పరిపాలనగా కొనసాగించడానికి రాజస్థాన్, బీహార్, ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ పంజాబ్‌లలో ఏ రాష్ట్రం శాసనంచేసినదని ప్రశ్నించగా ఏ రాష్ట్రమూ చేయలేదని మంత్రి సమాధానమిచ్చారు.

నగరంలో నిరుద్యోగ నిర్మూలనకు ఇతోధికంగా నిధులు

కౌన్సిల్‌లో మంత్రి చెన్నారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

జంటనగరాలలో నిరుద్యోగసమస్యను నిర్మూలించడానికి, మంచిపరిశ్రమలేవైనా ఉన్న పక్షంలో, వచ్చే సంవత్సరంలో ఎక్కువ నిధులను కేటాయించగలమని ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి రాష్ట్ర శాసన మండలిలో చేటి శాంతి హామీ యిచ్చారు.

ద్రవ్య వినియోగ బిల్లులపై చర్చకు సమాధానంచెబుతూ మంత్రి పై విధంగా అన్నారు.

జంటనగరాలలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసినట్టు ఫిర్యాదులు వస్తున్నవని ఆయన చెప్పారు. ఇందుకోసమై ప్రభుత్వం 1960వ సంవత్సరం నుండి పాలకి 10 లక్షల రూపాయల చొప్పున మంజూరు చేస్తున్నదని మంత్రి చెప్పారు. పాత నగరంలో నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి ప్రత్యేక పథకాలు ఉన్నవి పక్షంలో వాటిని పరిశీలించగలమని మంత్రి హామీ యిచ్చారు.

ద్రవ్య వినియోగం బిల్లులను ఆమోదించిన అనంతరం సభ నిరవధికంగా వాయిదా పడింది.

పోచంపాడు ప్రాజెక్టు పనిని నిర్ణీత కార్యక్రమం ప్రకారం ప్రారంభించడం జరిగిందని మంత్రి చెప్పారు.

పనివళ్ళ చేతవాల సంఘాన్ని 4 నెలలలో శాశ్వతాలక నివేదిక సమర్పించవలసిందిగా కోరగలమని మంత్రి చెప్పారు ఉద్యోగులసంస్థలకు చేతవాల సంఘంలో స్థానం కల్పించాలనే అభ్యర్థనను మంత్రి తోసివుచ్చారు.

పంటలకు పశువులకు కూడా భీమా పథకాన్ని వర్తింపచేయాలనే అభ్యర్థనను గూర్చి ప్రస్తావిస్తూ దీనివల్ల పశుభాస్కి ఎక్కువ పొమ్ము కర్చుకాగలదని, దానిని భరించే ఆర్థిక స్తోమత పశుభాస్కికి యింకా రాలేదని మంత్రి అన్నారు.

అంతకుముందు శ్రీ వి.పి. రాజుకాచారి సభ్యుని ప్రారంభిస్తూ గృహనిర్మాణ శాఖను ఆమంత్రి వదులుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల ఎస్. జి. వోల ఉద్యోగ పరిస్థితులను పరిశీలించాలని. కార్మిక సహాయం ప్రకటించాలని ఆయనకోరారు

ఆంధ్రప్రదేశ్ నుండి చేసిన వస్త్రాలు ఎగుమతిచేయడానికి గల అవకాశాలను పరిశీలించేందుకై ఒక ప్రతినిధి వర్గాన్ని విదేశాలకు పంపించాలని శ్రీ ఎ. ఎల్. వారాయణ చేసిన హర్షం ప్రకటించారు.

అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలని శ్రీ పి. శ్రీరామమూర్తి కోరారు

శ్రీశైలం ప్రాజెక్టుకై భూములు స్వాధీనం చేసుకున్న వారికి త్వరగా పరిహారం చెల్లించాలని శ్రీ ఎం. సుబ్బారెడ్డి కోరారు.

జంటనగరాలలో నిరుద్యోగ సమస్యా నిర్మూలనకై ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీ అజముద్దీన్ అన్నారు.

నగరంలో యింకా ఎక్కువ పిటి బస్సులను ప్రవేశపెట్టాలని శ్రీమతి వరవ్యతి దేవి సూచించారు.

ఆర్థిక సంవత్సరాన్ని ఏప్రిల్ 1నుండి బదులు జనవరి 1 నుండే ప్రారంభించాలని శ్రీ నిరాశివన్ సూచించారు.

డిపెన్యూల పరిస్థితిపై ముఖ్యమంత్రికి పిల్లలమర్రి వివరణ

హైదరాబాద్, మార్చి 31 ఎ.ఎన్.ఎస్

రాష్ట్రశాసనసభ్యులిలోని ప్రతిపక్షనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు కలుసుకొని జామపట్ల కమ్యూనిస్టు డిపెన్యూల స్థితిగతులను ఆయన దృష్టికి తెచ్చారు.

అంతకుముందు శ్రీ వెంకటేశ్వర్లు హైదరాబాద్ సికింద్రాబాద్ జిల్లాలో వున్న కాపవ పత్యులు శ్రీయుతులు టి. నాగిరెడ్డి, గంటూరు కాపవయ్యలతో ఇంటర్వ్యూ జరిపారు.

కమ్యూనిస్టు డిపెన్యూలకు స్టాలిన్ రచనలు జామ పట్ల కమ్యూనిస్టు పార్టీ పత్రిక జనశక్తి పరవరాచేయడం లేదన్న విషయాన్ని కూడా ముఖ్యమంత్రికి తెలియ చేసినట్టు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు పేటి శాంతి చేసిన ప్రకటనలో వెల్లడించారు.

ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించగలమని ముఖ్య మంత్రి హామీ యిచ్చినట్టు డిపెన్యూలను పారిశ్రామికులకు దరి చావుల లోని జైళ్ళకు బదిలీ చేసే అంశాన్ని కూడా ఆలోచించగలమన్నట్టున్నా ప్రకటన తెలిపింది.

ప్రతి డిపెన్యూ కుటుంబానికి నెలకు 60 రూపాయల జీతమును మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి విముఖత చూపినప్పటికీ జీతాలను మంజూరు చేసే విషయంలో ఉదారంగా వ్యవహరించ గలమని ఆయన హామీ ఇచ్చారు. డిపెన్యూలకు కళ్ళ జోళ్లు పరవరా అయ్యేటట్టు చూడగల మన్నారాయన.

విచారణ ఉత్తర్వుపై ఆంధ్రాయూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ హర్షం

విశాఖపట్టణం, మార్చి 31 (పి. పి. ఐ)

ఆంధ్రాయునివర్శిటీ వ్యవహారాలపై దర్యాప్తు జరపడానికి న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్‌ను నియమించడంపట్ల వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ నేడు హర్షం ప్రకటించారు.

స్పానిష్ విమానం కూలిన ఫలితంగా 50 మంది మరణం

మాడ్రిడ్, మార్చి 31 (రాయిటర్)

టాంజీర్స్‌కు కొంత దూరంలో స్పానిష్ నిమానమొకటి మధ్యధరా సముద్రంలో కూలిపోయిన ఫలితంగా 50 మంది మరణించారు.

హైకమిషనర్ పదవి స్వీకరించడానికి సచార్ అంగీకారం

న్యూఢిల్లి, మార్చి 31 (పి.టి.ఐ)

సింహళంలో భారత హైకమిషనర్ పదవి స్వీకరించడానికి శ్రీ భీమసేన్ సచార్ అంగీకరించారు. ఆయనఏప్రిల్ 14వతేదీన తమ మాతవ బాధ్యతలను స్వీకరిస్తారు.

చైనాలో అమెరికా గూఢచారి విమానం కూల్చివేత

పెకింగ్ మార్చి 31 (ఎ ఎఫ్. పి)

నైరుతి దక్షిణ ప్రాంతంలోని ఉన్నత గగనపథంలో విహరిస్తున్న అమెరికా గూఢచారి విమానాన్ని కూల్చి వేసినట్టు పక్షచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

అమ్మకానికి
ఫియాట్ కారు
1956 మోడల్
చక్కగా పనిచేసే స్థితిలో ఉన్నది
వివరాలకు:
మోహన్ స్టూడియో
సుల్తాన్ బజారు, హైదరాబాద్
A.A.

ఆస్తి అమ్మకమునకు
బాగా వెలుతురు గల
మూడంతస్థుల భవనం
నం 4-5-805 నుండి 819,
సుల్తాన్ బజార్ లోని బడీచావుడీ
ఉదయం 8 నుండి సాయంత్రం 7 గంటల వరకు భవనాన్ని చూడవచ్చు
(R-3206)

వైమానికుల రిక్రూట్‌మెంటు

భారత వైమానిక దళంలో వైమానికుల భర్తీ జరుగుతున్నది వయస్సు సవరించి పరిమితి చేయబడు తేదీన 17,20 సంవత్సరాల మధ్య ఉండవలెను విద్యార్హతలు; మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన అర్హత, పాంతేశ్ వస్త్రులకు ఉపయోగకరమైన లెక్కలు, సైన్సు అభ్యసించి యుండవలెను శారీరక అర్హత; ఎత్తు 5 అడుగులు అంతకు హెచ్చు, ఛాతీ సంకోచం 30 అంగుళాలు విస్తారం కనీసం 32 అంగుళాలు బరువు 105 పౌన్లకు తక్కువ ఉండరాదు. శరీరారోగ్యం చూపు, శ్రవణ శక్తి మామూలు స్థాయిలో ఉండవలెను. సెలెక్షన్; రిక్రూటింగ్ ఆఫీసువద్ద జరుపబడే పోటీలలో ఉత్తీర్ణత అవసరం. అర్హతగల అభ్యర్థులు తమ స్వంత ఖర్చులపై ఈ క్రింద చెప్పబడిన జతిత్రలతో పర్టిఫికేట్ తోపాటు బేగంపేటలోని ఏర్ ఫోర్సు స్టేషన్ వద్ద గల ఏర్ ఫోర్సు రిక్రూటింగ్ ఆఫీసుకు ప్రతి పోమవారాలు ఉదయం 7 గంటల 30 నిముషములకు రావచ్చును. (1) విద్యార్హతల పర్టిఫికేట్ (మెట్రిక్ / యస్. యస్. యల్. సి / యస్. యస్. సి) (2) గత ఆరు నెలలలోగా గజెటెడ్ ఆఫీసర్, హెడ్ మాస్టర్ లేక ప్రిన్సిపాల్ చే సంతకం చేయబడిన క్యారక్టర్ పర్టిఫికేట్. ఈ క్రింద చూపబడిన స్థలములవద్ద కూడా అభ్యర్థులు నెట్టు/ఇంటర్వ్యూ చేయబడుదురు.

విజయవాడ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి కార్యాలయంవద్ద 1965 సంవత్సరం ఏప్రిల్ 6 7 తేదీలలో ఉదయం 10 గంటలకు.

గుంటూరు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి వద్ద 14-4-1965 తేదీనాడు ఉదయం 10 గంటలకు

మచిలీపట్టణంలో ప్రభుత్వ హాయ్యర్ సెకండరీ స్కూలువద్ద 20-4-65 తేదీనాడు ఉదయం 10 గంటలకు

గోదావరి, మునిసిపల్ టౌన్‌హాల్స్ జంగారెడ్డి వద్ద 26-4-1965 తేదీన ఉదయం

విజయవాడలో గాంధీ పర్వతం అభివృద్ధికి ఐదు లక్షల పథకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, మార్చి 30

మైసూరు ఉద్యానవనాల శాఖ డైరెక్టర్ డాక్టర్ యం హెచ్. మరిగౌడ గాంధీ కొండపై దృశ్యాలను రూపొందించడానికి ఒక పథకాన్ని ఇదివరకే సమర్పించారు. గాంధీ స్మారక నిధి వంద్యాధ్యక్షుడు డాక్టర్ జి.ఎస్. మేల్కోటే అధ్యక్షతన జరిగిన ఒక సమావేశంలో గాంధీ కొండను అందమైన ప్రదేశంగా అభివృద్ధి చేయడానికై సుమారు 75 లక్షల రూపాయల ఖర్చుతో కూడిన ఒక పథకాన్ని రూపొందించారు. ఈ పథకం అమలుకు డాక్టర్ జి. ఎస్. మేల్కోటే అధ్యక్షతన ఈ క్రింది వారితో ఒక కమిటీ ఏర్పాటైనది. కమిటీ సభ్యులు:— శ్రీ కాశర పర్తి భావన్నారాయణ కె. వారాయణరావు. పాకారి నాగభూషణం కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ అంజది అలీ ఖాన్, రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖ అదనపు కార్యదర్శి శ్రీ జి ఎ పరమేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ శాఖ డైరెక్టర్ శ్రీ జి. వెంకట రమణారెడ్డి విజయవాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్ యం. ఎ. ఖుద్దూస్ శ్రీ జి ఎస్. రాజు కేంద్ర నీటి వనరులు విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు గాంధీ కొండను సందర్శించి అక్కడి జరుగుచున్న విద్యుచ్ఛక్తి సాకర్యానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.

వైమానిక దళ దినోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 30

ఏప్రిల్ 1వ తేదీ గురువారం నాడు న్యూఢిల్లీలో వైమానికదళ కేంద్రంలో 32 వ వైమానిక దళ వార్షికోత్సవం సందర్భంగా జరిగే లాంఛన పూర్వకమైన విన్యాసాలలో 500 మంది ఆఫీసర్లు కమిషన్ పొందని సీనియర్ ఆఫీసర్లు, వైమానిక దళ ఉద్యోగులు పాల్గొంటారు.

వైమానిక దళ సిబ్బంది అధిపతి ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ ఉదయం 8 గంటల 30 నిలకు సైనిక వందనం స్వీకరిస్తారు తదనంతరం ఆయన వైమానిక దళానికి చెందిన ఉద్యోగులకు చాయా సేవా పతకాలూ, మూడవ తరగతి విశిష్ట సేవా పతకాలు ప్రదానం చేస్తారు

కర్నూలులో ప్రభుత్వ సిబ్బంది కాల్ అటెన్షన్ దినోత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి)

కర్నూలు, మార్చి 30

ఈ నెల 27వ తేదిన కర్నూలు జిల్లా ప్రభుత్వోద్యోగులు శ్రీ డి శ్రీనివాసులు నాయుడు అధ్యక్షతన హాన్ గెజిటెడ్ ఉద్యోగుల భవనంలో సమావేశమై "కాల్ అటెన్షన్ డే" జరిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమలులో పెట్టిన కరువు భత్యాన్ని కృత్రిమంగా అధికమంగా ఉన్నదని, వేతనాల స్వరూపం గూడా పాపిగా వక్రమంగా లేదని శ్రీ శ్రీనివాసుల నాయుడు తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు.

ఇటీవల ఏర్పాటైన 'పేకమిషన్' ఉద్యోగుల సేవకు సంబంధించిన నియమావళిని సవరించదలచినప్పటికీ అలా చేయకుండా పోయిందన్నారు శ్రీ నాయుడు. ఎన్నో సంవత్సరాలకు పూర్వం రూపొందించబడిన నిబంధనలే నేటికీ ఉద్యోగుల అభ్యున్నతికి అడ్డుతగులుతూ నిలిచివున్నవని కూడా అన్నారాయన. ఈ నిబంధనలను సవరించడం ఎంతైనా అవసరం. ఆ సవరణ ఎంత త్వరగా జరిగితే అంత మంచిది. ప్రభుత్వం త్వరలోనే పానుభూతితో ఈ సమస్యలను పరిష్కరిస్తుందని కాంక్షిస్తున్నానని శ్రీ నాయుడు అన్నారు.

వక్తలు శ్రీయుతులు బి.ఆర్. బుద్ధకవి యం. ఎ. వి. రామమూర్తి (పురప్రముఖులు), ఉపాధ్యాయుల ప్రతినిధి వెంకటరెడ్డి విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ నిజాంపాలారి కార్మికవర్గానికి ఉద్యోగుల ప్రతినిధి, వెంకటయ్య ప్రభృతులు ప్రసంగించారు

సమావేశం ముగిసేముందు ప్రభుత్వాన్ని తమ కోర్కెలను మన్నించవలసినదిగా అర్థిస్తూ పన్నులు ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు.

మద్రాసు, మైసూరు మున్నగు ఇరుగు పొరుగు ప్రభుత్వాలతో సమానంగా కరువుభత్యములను మంజూరు చేయుట; పేకమీషను ఉద్యోగులకు పాతికి న్యాయమును కలిగించుట జిల్లా నగరాలలో పనిచేసే ఉద్యోగులకు ప్రత్యేక వస్త్ర పరిహార భత్యాలను మంజూరు చేయుట

రాంజీ ట్రాఫీ సెమిఫైనల్స్‌లో హైదరాబాద్ గెలుపు

హైదరాబాద్, మార్చి 30 (పిటిఐ)

రాంజీ ట్రాఫీ సెమి ఫైనల్స్‌లో హైదరాబాదు జట్టు ఇన్నింగ్స్ 128 పరుగులతో ఉత్తర ప్రదేశ్‌ను ఓడించి ఫైనల్ కు చేరుకున్నది. గంటల ఆట ఉండగానే హైదరాబాద్ జట్టు విజయాన్ని సాధించినది. మరి స్కోర్ వివరాలు హైదరాబాదు 616, ఉత్తర ప్రదేశ్ 191, 301.

గడచిన యేడాదిలో మనదేశం నుండి బ్రిటన్‌కు ఎగుమతులు

న్యూఢిల్లీ, మార్చి 31

భారత దేశం నుంచి బ్రిటన్‌కు 1963లో రు. 187.6 కోట్లు చేసే వస్తువులు ఎగుమతి అయినవి 1964లో 187.8 కోట్లుచేసే వస్తువులు ఎగుమతి అయినవి. 1964లో రు. 77.4కోట్లుచేసే తేయాకు ఎగుమతి అయినది బ్రిటన్‌కు రు. 38.6 కోట్లుచేసే వస్త్రాలూ మాలూ ఎగుమతి అయినవి.

1963లో బ్రిటన్ నుంచి భారత దేశానికి రు. 152 కోట్లుచేసే వస్తువులు ఎగుమతి అయినవి. కాని 1964లో రు 148.9కోట్లుచేసే వస్తువులు మాత్రమే బ్రిటన్ నుంచి భారత దేశానికి దిగుమతి అయినవి. ఇందులో విద్యుత్ యంత్రాలు కాని ఇతరయంత్రాలు రు. 68.0కోట్లు. విద్యుత్ యంత్రాలు రు. 23.8 కోట్లు. ఇవి మూడు ఉక్కు రు. 14.0 కోట్లు.

1964లో బ్రిటన్ నుంచి భారత దేశానికివచ్చిన దిగుమతులకంటే భారతదేశం నుంచి బ్రిటన్‌కు జరిగిన ఎగుమతులు ఎక్కువ.

243 కళాఖండాల ప్రదర్శనం

హైదరాబాద్, మార్చి 30 (పి.టి.ఐ.)

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ వార్షిక ఎగ్జిబిషన్ (1965)కు సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ వెళుపాడ గోపాలరెడ్డి నేడిక్కడ ప్రారంభోత్సవం చేసారు.

ఎగ్జిబిషన్ లో 90 మంది చిత్రకళాకారులు రూపొందించిన 243 కళాఖండాలు ప్రదర్శనకు వుంచారు. వీటిలో అతిత్వ కళాఖండాలు వున్నాయి. ఎగ్జిబిషన్ పోటీ విశేషాలకు విడివిడిగా మూడు వందల రూపాయల నగదు బహుమతులను అందచేసారు.

ఆక్టాయ్‌రద్దుకు కంటోన్మెంట్ బోర్డు విముఖత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, మార్చి 30

నేడు జరిగిన సికిందరాబాదు కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో ఆక్టాయ్ పన్నును రద్దుచేయడానికై ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంపై చర్చ జరిగింది. సమావేశానికి బోర్డు అధ్యక్షులు శ్రీ జి. యం. సయీద్ అధ్యక్షత వహించారు.

శాంతికి భంగం కాకుండా పండుగలు జరుగకుండా చూడడానికి బోర్డు ఆఫీసు ఆవరణలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లు జరిగాయి.

ఆక్టాయ్ పన్నును రద్దుచేస్తూ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం అమలు అయ్యేది ఒక్క హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఆంధ్రప్రాంతంలోనా లేక రాష్ట్రమంతటికీనా వివరించాలంటూ స్థానిక స్వపరిపాలనశాఖ కార్యదర్శికి ఒక లేఖ వ్రాసినట్లు బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సమావేశానికి తెలియ చేసారు. ఆక్టాయ్ పన్నురద్దువల్ల సికిందరాబాదు కంటోన్మెంట్ బోర్డుకు నీటా ప్రభుత్వం నుండి వచ్చే 60 వేల రూపాయల జాబా పోతుందన్నారాయన.

బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ పి. జగన్నాథం మాట్లాడుతూ 1924 సంవత్సరానికి చెందిన కంటోన్మెంట్ చట్టంలోని 60వ సెక్షన్ క్రింద కంటోన్మెంట్ ప్రాంతంలో ఆక్టాయ్ పన్ను విధించడానికి ఎట్టి అటకం వుండరాదనారు కంటోన్మెంట్ బోర్డు ప్రతి సంవత్సరం 9 లక్షల రూపాయలలోటు భరించవలసి వస్తున్నదని తన ఆదాయం కోల్పోవడానికి బోర్డు సిద్ధంగా లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసాడు.

రాష్ట్రంలో ఆక్టాయ్ పన్ను రద్దు చేయాలని ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం దృష్ట్యా కంటోన్మెంట్ ప్రాంతంలో ఆక్టాయ్ పన్ను విధింపు కొనసాగించడానికి కంటోన్మెంట్ చట్టంలోని 60వ సెక్షను క్రింద అవకాశమున్నదో లేదోనని బోర్డు న్యాయ సలహాదారువద్ద తెలుసుకొనవలసిందని బోర్డు సమావేశం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను కోరింది.

విజయవాడలో పద్మశ్రీ చిత్తూరు నాగయ్యకు ఘనసన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, మార్చి 30

విజయవాడలో పద్మశ్రీ చిత్తూరు వి నాగయ్యకు ఈ నెల 28న ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంలో స్థానిక గాంధీమున్సిపల్ హైస్కూలులో ఏర్పాటైన బహిరంగసభకు వినీనటుడు శ్రీ ఎస్. వి. రంగారావు అధ్యక్షత వహించారు. సభలో "ఆంధ్రప్రభ" సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య ప్రముఖ సినీదర్శకులు శ్రీ బి. ఎన్. రెడ్డి శ్రీ నాగయ్య ప్రతిభావిశేషాలను, వీనీరంగంలో చేసిన కృషిని త్యాగనిరతిని ప్రస్తావిస్తూ ప్రసంగించారు. సన్మాన సంఘం తరపున శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు శ్రీ నాగయ్యకు పన్నాపత్రం సమర్పించారు.

అంతకుముందు పద్మశ్రీ నాగయ్యను శ్రీ ఎస్. వి రంగారావునుపురవీధులలో ఊరేగించారు.

రామదాసు 'శతదినోత్సవం'

ఇక్కడ రామదాసు చలనచిత్ర ప్రదర్శనం ప్రారంభమై మారు రోజులు పూర్తి అయిన సందర్భంగా స్థానిక ఎస్. కె. పి. వి. వి. హిందూ హైస్కూలులో ఏర్పాటైన రామదాసు చిత్రం శత దినోత్సవానికి శ్రీ నాగయ్య ముఖ్య అతిథిగా హాజరైనారు. ఉత్సవ సభకు కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. రామమంత్రాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు సుంకర కనకారావు, జి.వి.ఎస్.శాస్త్రి శ్రీ నాగయ్య శ్రీ రంగారావులకు మాతవస్త్రాలు సన్మాన పత్రాలు సమర్పించారు. రామదాసు చిత్రం ప్రదర్శించిన మారుతి హాలు యాజమాన్యం తరపున శ్రీ నాగయ్యకు జ్ఞాపకమును ప్రతిమను బహూకరించారు. మున్సిపల్ హైస్కూలులో జరిగిన బహిరంగసభలో సన్మాన సంఘం తరపున శ్రీ నాగయ్యకు వెండి గ్లోబును బహూకరించడం జరిగింది

విజయవాడలోని వివిధ సంస్థలు శ్రీ నాగయ్యను ఘనంగా సన్మానించాయి. పట్టణ పురపాలకసంఘం పౌరసన్మానం హాల్ సందర్శనమర్పణ చేసారు.

మిల్లు వస్త్రాల ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 30

మిల్లు వస్త్రాలూ, నూలు ఉత్పత్తి గత ఫిబ్రవరి నెలలో 41.4 కోట్ల గజాలకు (37.9 కోట్ల మీటర్లకు) పెరిగింది. గిరుడు అదే నెలలో నిటి ఉత్పత్తి 38.2 కోట్ల గజాలు మాత్రమే.

ఫిబ్రవరిలో మిల్లులలో ఉత్పత్తయిన నూలు 16.9 కోట్ల పౌనులు గిరుడు అదే నెలలో 16.1 కోట్ల పౌనులు నూలు ఉత్పత్తయింది.

1965 లో మొదటి రెండు నెలలలోనూ మిల్లు వస్త్రాల ఉత్పత్తి 85.2 కోట్ల గజాలు (77.9 కోట్లమీటర్లు.)

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

స్వర్ణముఖి పైఆనకట్ట నిర్మాణం, గిరిజనాభివృద్ధి పథకాలు ఆహార ధాన్యాలకార్పొరేషన్

హైదరాబాద్, మార్చి 30 (పిటిఐ) శ్రీకాకుళం జిల్లాలో బంటుమర్కు వద్ద గ్రామంవద్ద సువర్ణముఖి పై 10 లక్షల రూపాయల వ్యయంతో ఒక ఆనకట్ట నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తున్నదనీ, శ్రీ గున్నయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ ఎస్ సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ ఆనకట్టక్రింద రోత్తగా 500ఎకరాల భూమి పూర్వంఉన్న ఆనకట్టక్రింద గల వేయి ఎకరాల భూమి సాగుచేయడానికి నీరు అందించగలదని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మండిపోన్ని గెవెన్యూ వివరాలు తమకు లేరవలసివున్నదని ఈ వివరాలు అవసరం తరువాత ఈ ప్రతిపాదనకు తుదిరూపం ఇవ్వబడుతుందని మంత్రి సుబ్బారెడ్డి తెలియజేశారు.

గిరిజనాభివృద్ధి

పూర్వం ఉన్న 4 బహుళార సాధక ప్రాజెక్టులతో కలసి, రాష్ట్రంలో మొత్తం17గిరిజనాభివృద్ధిప్రాజెక్టులుకలవనీ, కేంద్రం, ఈ ప్రాంతాలలో మొదటిదశలో ఉన్నప్రాంతాలకు పది లక్షల రూపాయలు, రెండవదశలో ఉన్న ప్రాంతాలకు 10 లక్షల రూపాయలు మంజూరు చేసిందని శ్రీ సత్యనారాయణ రాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ లక్ష్మీ నరసయ్య తెలియజేశారు.

కేంద్రప్రభుత్వం అభ్యర్థనపై రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో కాలిలిజాడాటనను నిరోధించే పథకాలను చేపట్టిందనీ, ఈ పథకాల నిర్వహణకు అవసరమైన మొత్తంలో సగం కేంద్రప్రభుత్వం భరిస్తుందని శ్రీ నర్సేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి వి. నరసింహారావు తెలియజేశారు.

అంటనగరాలలో పప్పు దినుసుల కొరత ఏర్పడిందన్న విషయం ప్రభుత్వానికి తెలుసుననీ, పప్పు దినుసులు కొంతగా ఉన్న ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం నుండి పప్పుదినుసులు భారీ ఎత్తున ఎగుమతి జరుగడం వల్ల పప్పుదినుసుల ఎగుమతి విషయంలో ఇతర రాష్ట్రాలు నిషేధాలు విధించడం వల్ల, అదిక ధరల వల్ల ఈ కొరత ఏర్పడిందని రాజగోపాలాచారి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు.

మహారాష్ట్రానికి వేయిటన్నుల శనగపప్పును సరఫరాచేయడానికి పంజాబ్ అంగీకరించిందని దిగుమతి ఏర్పాట్లు జరుగుతున్నాయని మరో వేయి టన్నుల శనగ పప్పుకొరకు రాజస్థాన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించడం జరిగిందని రాష్ట్రంనుండి జరుగుతున్న పప్పుదినుసుల ఎగుమతిని క్రమబద్ధీకరించేయాలనే ప్రతిపాదన, పప్పు దినుసులు ధరలను నిర్ణయించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి బలరామిరెడ్డి తెలియజేశారు.

రాష్ట్ర అర్థగణాంకశాఖ అంచనాల ప్రకారం 1964-65 సంవత్సరంలో ఖరీఫ్ పంటలో రాష్ట్రంలో 38.12,000 టన్నుల పప్పు దినుసులు ఉత్పత్తి అవుతాయని లియ్యం విషయంలో తుది అంచనాలు ఈనెలాఖరు తరువాతనే తెలియగలవని శ్రీ చిచ్చయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవసాయ మంత్రి బలరామిరెడ్డి వివరించారు.

హైదరాబాద్‌లో ఆహారధాన్యాల కార్పొరేషన్ ప్రాంతీయ శాఖాలయం నెలకొల్పబడిందనీ విజయవాడలో సబ్ రీజియన్ శాఖాలయం నెలకొల్పబడిందనీ, ఆహార ధాన్యాల కార్పొరేషన్ ఆహార ధాన్యాలు తదితర ఆహార పదార్థాల కొనుగోలు, నిల్వ చేయడం, రవాణా, పంపిణీలను నిర్వహిస్తుందనీ, ఉత్పత్తిదారులకు సరఫరిసాకర్యం కల్పిస్తుందని మంత్రి బలరామిరెడ్డి తెలియజేశారు.

ఆహారధాన్యాల కార్పొరేషన్ ఆహార ధాన్యాలు ఇతర ఆహార పదార్థాల ఉత్పత్తికి దోహదం చేస్తుందనీ, రైసుమిలులను పిండి మిల్లులను స్థాపించడంలో సహాయపడుతుందనీ, ఈ విధంగా ఆహార ధాన్యాలు ఆహార పదార్థాల సేకరణకు కృషిచేస్తుందని ఆయన అన్నారు.

చక్కెర పంపిణీ బాధ్యత ఆహార ధాన్యాల కార్పొరేషన్‌కు అప్పగించబడలేదని మంత్రి తెలియజేశారు.

ఎన్. సి. సి. ఉద్యోగినుల కొరకు కొత్త కళాశాల ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 30

జాతీయ విద్యార్థి సైనిక దళం అధికారులకు (ఎన్.సి.సి. ఉద్యోగినులకు శిక్షణ యివ్వటానికై గ్వాలియర్ లో ఒక కళాశాలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం అనుమతించింది.

కాంపిలోని ఎన్ సి సి అధికారుల శిక్షణ పాఠశాలలోనూ పురుషులే ఎన్.సి.సి. పరివత్తులోనూ ఇంతవరకు ఈ ఉద్యోగినులకు శిక్షణ యివ్వడం జరుగుతున్నది. ఎన్.సి.సి బాలికల విభాగంలో విద్యార్థి సైనికుల సంఖ్య (కేడెట్లు) పెరగడంతో జాతీయవిద్యార్థి సైనికదళం శాఖలకు ఉద్యోగినులశిక్షణ యివ్వటానికి ప్రత్యేకంగా ఒక సంస్థ వుండవలసిన అవసరం ఏర్పడింది.

బాలికలవిభాగం శాఖలకు సీనియర్ వింగ్, జూనియర్ వింగ్‌కు చెందిన ఉద్యోగినులకు కళాశాలలో కమిషన్ మంజూరుచేయటానికి ముందుగా యిచ్చే శిక్షణ లభిస్తుంది. అంతేగాక పూర్తిశాలిక పద్ధతిని పనిచేయటానికి యిష్టపడిన జూనియర్ వింగ్ ఉద్యోగిస్త్రీలకూ, సీనియర్ వింగ్‌లో ఉద్యోగినులుగా సేవచేయటానికి ఇష్టపడిన ఎన్. సి. సి. సమాయ విద్యార్థి సైనికాధి అధ్యాపకులకు ఈ కళాశాలలో కవ్వర్సన్ కోర్సులను నిర్వహిస్తారు.

వచ్చే నెలలో ఈ కళాశాలలో మొదటి కోర్సు ప్రారంభమౌతుందని అనుకుంటున్నారు.

పాఠశాల కార్యక్రమాల ప్రసార సమయం తగ్గింపు

హైదరాబాద్, మార్చి 31

పాఠశాల కార్యక్రమాల ప్రసార సమయం యిప్పటివలె 30నిముషాలుగాక యికపై 20 నిముషాలు వుండాలని యిందువల్ల విద్యార్థులు యీ కార్యక్రమాలను గురించి చర్చించడానికికొంత వ్యవధి వుంటుందనీ ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ కేంద్రాల పాఠశాల కార్యక్రమాల సంయుక్త సంప్రదింపుల సంఘం మొన్న యిక్కడ సమావేశమై నిశ్చయించింది. ఇందుకు వీలుగా పాఠశాలలో తరగతులను ఏర్పాటు చేయవలసిందని విద్యాశాఖ డైరెక్టరును కోరడమయింది. ఆకాశవాణి ప్రసారం చేసే పాఠశాల కార్యక్రమాలను పాఠ్యక్రమంలో భాగంగా పరిగణించాలని కూడా విద్యాశాఖ డైరెక్టరును అభ్యర్థించారు.

పాఠశాల కార్యక్రమాలను గురించి స్థూలంగా సమీక్ష జరిపిన అనంతరం ఈ సంఘం వాటి ప్రమాణాలను పెంపొందించి వాటిని మరింత ప్రయోజనాత్మకంగా రూపొందించేందుకు తీసుకోదగు చర్యలను గురించి చర్చ జరిపింది.

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం డైరెక్టరు, డాక్టర్ ఎ. వీరభద్రరావు యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో విద్యాశాఖ డెప్యూటీ డైరెక్టర్, శ్రీ పి. ఆదివారాయణ పలువురు కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ డి. ఎస్. మత్రహ్మణ్యం, శ్రీ జల్కికర్ సూసేన్, శ్రీ పి. సత్యనారాయణ ప్రభృతులున్నారు.

అక్రమ తూనికల వినియోగంపై జరిమానా విధింపు

హైదరాబాద్, మార్చి 31

1957 వ సం. ఆంధ్రప్రదేశ్ తూనికలు కొలమానాలు (ఎన్‌ఫోర్స్‌మెంటు) చట్టం 7.23 సెక్షనుల అతిక్రమించి అక్రమ తూనికలను వినియోగించిన అభియోగంపై మదిరలో పాలా దుకాణాదారు శ్రీ ఎల్లయ్యకు, ఖమ్మంలోని తూనికలు కొలమానాల ఇన్స్పెక్టరు పాపిక్యూటు చేశారు, ఖమ్మం మునిసిఫ్ మేజిస్ట్రేటు కేసును విచారించి నిందితునికి 25 రూపాయలు జరిమానా విధించారు.

జాతీయ పొదుపు పథకం పాటలు, గేయాల పోటీల ఫలితాలు

హైదరాబాద్, మార్చి 31

ఆంధ్రప్రదేశ్ జాతీయ పొదుపు పథకం రాష్ట్ర కమీషనరు, గత ఫిబ్రవరిలో జాతీయ పొదుపు పథకంపై తెలుగు, ఇంగ్లీషు ఉర్దూ భాషలలో పాటలు, గేయాల పోటీలను నిర్వహించారు ప్రతి భాషలోను 3 బహుమతులను ఇస్తారు. మొదటి బహుమతి 100 రూపాయలు రెండవ బహుమతి 50 రూపాయలు మూడవ బహుమతికి 25 రూపాయలు.

దిగువ వారు బహుమతులను గెలుచుకున్నారు.

1. తెలుగు భాషలో మొదటి బహుమతి శ్రీ బె బాపురెడ్డి (విశాఖపట్నం) 2 ద్వితీయ బహుమతి శ్రీ కేశవాచారి (హైదరాబాదు). 3. తృతీయ బహుమతి శ్రీ శాఖూరి వెంకటరమణ పారుపుడి (పురం).

ఉర్దూలో

1 ప్రథమ బహుమతి (జహీద్ రజ్వీ హైదరాబాదు 2 ద్వితీయ బహుమతి శ్రీ సర్ఫరాజ్ హుస్సేన్, (హైదరాబాదు)

ఇంగ్లీషులో

ప్రథమ బహుమతి శ్రీ జ ఫ్ర రీ హుస్సేన్ (హైదరాబాదు).

పోటీల్లో గెలుపొందిన వారికిబహుమతులు లోకోపయోగపరంగా బహుమతులు అందజేస్తారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి గాయాలు

(ఆంధ్రభూమి విలేకరి)

భువనగిరి, మార్చి 31

భువనగిరి మీదిపాన సింగంగూడాపద్రి పెదపోలు నరసింహా అనే 70 సంవత్సరాల వృద్ధుడు ఆస్పత్రిదగ్గర రోడ్డును దాటుతుండగా లారీక్రింద పడ్డాడు. అతని కుడికాలు విరిగాయి తలపై దెబ్బ తగిలింది. భువనగిరి ఆస్పత్రి డాక్టర్ వృద్ధుని ప్రమాద పరిస్థితిని గమనించి వెంటనే చికిత్సనిమిత్తం అతనిని ఉస్మానియా ఆస్పత్రి (హైదరాబాద్)కి పంపారు. నరసింహా భువనగిరి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆస్పత్రి నుండి అలుటకు వచ్చినట్లు తెలుస్తున్నది.

భువనగిరి పట్టణ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ యం. రాజు లారీ డ్రైవరును అరెస్టుచేసి నంబుటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి గాయాలు

(ఆంధ్రభూమి విలేకరి)

భువనగిరి, మార్చి 31

భువనగిరి మీదిపాన సింగంగూడాపద్రి పెదపోలు నరసింహా అనే 70 సంవత్సరాల వృద్ధుడు ఆస్పత్రిదగ్గర రోడ్డును దాటుతుండగా లారీక్రింద పడ్డాడు. అతని కుడికాలు విరిగాయి తలపై దెబ్బ తగిలింది. భువనగిరి ఆస్పత్రి డాక్టర్ వృద్ధుని ప్రమాద పరిస్థితిని గమనించి వెంటనే చికిత్సనిమిత్తం అతనిని ఉస్మానియా ఆస్పత్రి (హైదరాబాద్)కి పంపారు. నరసింహా భువనగిరి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆస్పత్రి నుండి అలుటకు వచ్చినట్లు తెలుస్తున్నది.

భువనగిరి పట్టణ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ యం. రాజు లారీ డ్రైవరును అరెస్టుచేసి నంబుటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

అఖిల భారత విద్యా, వ్యవసాయ సర్వీసుల ఏర్పాటుకు తీర్మానం

రాజ్య సభలో ఏకగ్రీవ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 30 (యు ఎన్ ఐ)

రెండు అఖిలభారత విద్యా సర్వీసులను-అఖిలభారత విద్యావరిషను (సాధారణ విద్య, సాంకేతిక విద్య) అఖిలభారత వ్యవసాయ సర్వీసును-సృష్టించడానికి ఉద్దేశించిన అధికార తీర్మానాన్ని రాజ్య సభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది

ఈ విధమైన తీర్మానాన్ని మూడింటా రెండు వంతుల మెజారిటీతో ఆమోదించవలసి ఉన్నది ఇతే రాజ్య సభలో హాజరైన 126 మంది సభ్యులు యీ తీర్మానానికి అనుకూలంగా ఓటుచేశారు

అంతకుముందు హోమ్ వ్యవహారాల మంత్రి శ్రీ బె ఎల్ హాథీ సమాధానం చెబుతూ, జాతీయ సమైక్యత దృష్ట్యానే కాక విద్యా వ్యవసాయ రంగాలలో పనిచేసే వారి ప్రతిపత్తిని పెంచడానికి ప్రతిభావంతులైన వారిని ఆకర్షించడానికి ఇది ఉద్దేశించబడినదని, చెప్పారు.

సభ్యులు చేసిన సూచనలను పరిశీలించగలమని బిల్లును తయారుచేసేటప్పుడు యీ సూచనలను అందుపాందువరచగలమని ఆయన చెప్పారు.

కొత్తసర్వీసులను సృష్టించడంద్వారా అధికార కేంద్రీకరణకు ప్రభుత్వం యోచిస్తున్నదనే ఆరోపణను శ్రీ హాథీ ఖండించారు.

166 మంది వ్యవసాయ శాస్త్రజ్ఞులకు పట్ట ప్రదానం

న్యూఢిల్లీ, మార్చి 30 (పి.టి.ఐ)

భారత వ్యవసాయ పరిశోధనా కేంద్రం స్వాతంత్ర్యోత్సవంలో నేడు 166 మంది శాస్త్రజ్ఞులకు పి హెచ్ డి ఎం. ఎస్. సి. డిగ్రీలను ప్రదానం చేశారు.

ఇంతవరకు యీ కేంద్రం నుండి 671 మంది వ్యవసాయ శాస్త్రజ్ఞులు పట్టాలుపొందారు.

కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎ. సి. జాగ్లా స్నాతకోత్సవాన్ని చేశారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కొత్త పథకాలు

(ఆంధ్రభూమి విలేఖరి)

తిరుపతి, మార్చి 30

తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సెనేట్ హాల్లో సమావేశం ఈ నెల 27న అడ్మినిస్ట్రేషన్ హాల్‌లో వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.సి. కామేశ్వరరావు అధ్యక్షత జరిగింది.

సమావేశానికి శ్రీ యం బలరామరెడ్డి యూనివర్సిటికి చేరిన 1964-65 సంవత్సరపు సవరించిన బడ్జెట్‌ను 1965-66 సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పిస్తూ సవరణలు 17,50,761 రూపాయల నికరలోటుతోనివి అని పాలనాధికారి (అడ్మినిస్ట్రేటర్)లోటుతో సహా గ్రాంటు అభివృద్ధి పెట్టుబడి ఖాతాలో క్రింద ఆదాయ వ్యయాలు సరుగా 37,77,900 రూపాయలుకలవని, 78,251 రూపాయలు వుండగలవని తెలియ చేశారు.

లోటు గురించి ఆయన ప్రస్తావించి దీనిని భర్తీ చేయడానికి పొదుపుచర్యలు తీసుకోవాలనీ మిగులు మొత్తాలలో కొంత భాగాన్ని, గ్రాంటు అభివృద్ధి కార్యక్రమాలకు మొత్తాలలో కొంత భాగాన్ని వినియోగించుకోవలసి వస్తుందనీ, ఈ భాగాలలోని పెట్టుబడులు పొగుచేసి స్వయం పరిశీలించవలసి వస్తుందనీ, ఈ విషయాన్ని ఆలోచించడం జరుగుతుందని అన్నారు.

కొత్త పథకాలు

తిరుమల తిరుపతి దేవస్థానాలధర్మకర్తల మండలితో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి సంగీత కళలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సును 1964-65లో ప్రారంభించి నిర్వహిస్తున్నది.

యూనివర్సిటీ ఈక్రింది కొత్తపథకాలు పరిశీలన నిమిత్తం ప్రభుత్వానికి పంపింది యూనివర్సిటి పంపిన కొత్త పథకాలు ఇవి: ఎస్.వి. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజిలో సుమారు 50 లక్షల రూపాయలతో కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు బయో-జియో కెమికల్ రెడియో మెట్రిక్ పరికరాలు సంబంధించిన ముఖ్యమైన మొక్కలపెంపకం, 16వ శతాబ్దం వరకు హిందీ తెలుగుశాసనపాఠాలు ఆధారపడి వున్న భాగవత పరిభాషాన్ని గురించి పరిశీలించే అవకాశాలు: శిల్పకళమొదలైనవి. వాల్మీకి ప్రణాళిక పరిశోధనా అధ్యయనాలు యూనివర్సిటి తయారు చేసింది. అనావృష్టి కరువుల కారణంగా యూనివర్సిటి కాలేజి విస్తరణ పోస్టు గ్రాడ్యుయేట్ విభాగాల కొరకు 71,25 లక్షల రూపాయలు ఇంజనీరింగ్ కాలేజి విస్తరణకు 33,50 లక్షలు హాస్టళ్ళ కొండలపై టీచర్సు రెస్ట్ హౌస్ నిర్మించడానికి 25 లక్షలు రూపా

వాణిజ్యభూమి

ఆస్బెస్టాస్ సిమెంట్స్ షీర్లధర 2 రూపాయలు తగ్గుదల

హైదరాబాద్ మార్చి 31

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజీలో సిర్పూర్ పేపర్ ఆస్బెస్టాస్ సిమెంట్స్ వాటాలలో మాత్రమే వ్యాపారం జరిగింది. సిర్పూర్ పేపర్ క్రిందటి ముగింపు ధర స్థాయిలోనే వ్యాపారం జరిగి 11-12వద్ద ముగిసింది. ఆస్బెస్టాస్ సిమెంట్స్ వాటాల ధర 2 రూపాయలు తగ్గి 84-00 వద్ద ముగిసింది.

ముగింపు ధరలు (మార్చి 31, ఆర్థి వరిశాటాల జాబితా:-

టెక్స్టైయిల్స్:-అబిడ్‌జాహి 67-00 డి.సి.ఆర్. 78-00, ఎమ్.ఎస్.కె. 1-50 సిర్ సిల్క్ 6-75 ఉస్మాన్ షాహి 60-00. మార్యలక్ష్మి 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00. పెన్‌గన్ టెక్స్ టైల్స్ 75-00, తెలంగాణా స్పిన్నింగ్ 5-00.

ఇంజనీరింగ్:- ఆల్విన్ మెటల్స్ 11-31 కస్టర్ట్స్ 20-00 మోడర్న్ ఇండియా 10-00, ఆంధ్రఫౌండ్రి 5-00.

కెమికల్స్:- కెమికల్ ఫర్టిలైజర్స్ 7-50 బయోకెమికల్ అండ్ సింథటిక్స్ 4-44 కోరమాండల్ ఫర్టిలైజర్స్ 10-00

మిశ్రమజాబితా:- సింగరేణి కాలరీస్ 9-75, ఆస్బెస్టాస్ సిమెంట్ 84-00 పోటీకి 12-00 పవ్యమ్ సిమెంట్స్ 100-00, ఇండియన్ డెటోనేటర్స్ 100-00, ఆటోఫిన్ లిమిటెడ్ 47-00 సిర్పూర్ పేపర్ 11-12, నిజామ్‌సుగర్ 53-40, తుంగభద్రా ఇండస్ట్రీస్ 10-00.

సెక్యూరిటీలు: రుణాలు:- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 97-25, 4 1/2 శాతం (1974 97-75 4 1/4 శాతం (1970) 97-00 (1972) 97-00, 4 శాతం (1967) 97-00, (1968) 97-00, (1969) 96-50, (1971) 96-25.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:- ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00, 4 3/4 శాతం (1975) 94-00.

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 5 1/2 శాతం 900-00.

వివిధవస్తువులాభాల జాబితా:-

నిజామ్‌సుగర్ 5 శాతం 18-85, నిజామ్‌సుగర్ 4 శాతం 15-20, సిర్పూర్ పేపర్ 6 శాతం 82-75, సిర్ సిల్క్ 6 శాతం 125-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 89-75. పవ్యమ్ సిమెంట్స్ 9 3 శాతం 100-00, మార్యలక్ష్మి కాటన్ 9.5 శాతం 10-00, పెన్‌గన్ టెక్స్టైయిల్స్ 9.5 శాతం 100-00, ఆంధ్రఫౌండ్రి 9.3 శాతం 50-00 తెలంగాణా స్పిన్నింగ్ 9.5 శాతం 5-00.

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00, ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

సూనెగింజల మార్కెట్

హైదరాబాదు, మార్చి 31

బాయిలా ధరలు:-

వేరుసెనగనూనె (జూన్ కాంట్రాక్టు) ప్రారంభ ధర 21-81 కనిష్ఠధర 21-31 గరిష్ఠధర 21-43. ముగింపు ధర 21-43.

రెడీధరలు:-ఆముదాలు 76-00, ఆముదం 15-35, వేరుసెనగ 98-00, వేరుసెనగనూనె 22-87, వేరుసెనగ కేకు 86-00.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు మార్చి 31

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం చాలా మందకొడిగా సాగి వేళాలు క్లియర్ జాబితాలోని వాలుగు కంపెనీల వాటాలకే పరిమితమైనాయి.

ప్లాంటింగ్‌లో వ్యాపారం నిదానంగా జరిగి బ్లూమౌంటెన్స్ వాటాల ధర 8 పైసలు పెరగగా కవ్వాలి డేలెడ్ కాఫీ వాటాలలో క్రిందటి ముగింపుధర వద్దనే వేళాలు జరిగాయి.

మిశ్రమ జాబితాలో రాల్మియా సిమెంట్స్ వాటాలధర 10 పైసలు తగ్గగా మెట్టూరు కెమికల్స్ వాటాల ధర 2 పైసలు మాత్రం పెరిగింది.

ముగింపుధరలు (మార్చి 31)

బాయిలా జాబితా:- దక్కన్ సుగర్స్ 10-00 బ్లూ మౌంటెన్స్ 2-06, కొచ్చిన్ మలబార్స్ 6-00, కవ్వాలిడేలెడ్ కాఫీ 24-90, కొత్తకోటాగిరి 2-80, పెరియకరమలై 8-56, రబ్బర్ 129-50, మదురా 81-25 ఫూడ్ ఇండియా విస్కోజ్ 102-50 తిరుపాత్మాకూర్ రేయాన్స్ 16-95 అలూమినియమ్ ఇండస్ట్రీస్ 18-09, అశోక్ లీల్యాండ్ 6-28 రాల్మియా సిమెంట్స్ 12-43, ఇండియా సిమెంట్ 4 93, మెట్టూరు కెమికల్స్ 13-62 వగైరా జాబితా -

భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 99-85 (1986 99-90 మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4శాతం 1970 (8-25, 1972 92-00. 4 1/2 శాతం (1974) 92-30.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 169-00 ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 149-25, పంజాబ్ నేషనల్ బ్యాంకు 20-75.

మగర్స్:- ఆంధ్రా 12-65 కాథలిక్ 91-00, ఇ. ఐ. డి. 33-44 కె.సి.పి. 22-30, మైసూర్ 18-25

రబ్బర్స్:- కైలాస్ 6-50 మలంకరా 16-50 కాలికట్ 24-00 వైకుంఠం 35-40.

టీ:- కెవలోరా 30-25, హైలెబారియా 12-60, హైలాండ్ 16-00, బాన్‌సుఖ్ 23-00, పార్క్‌వైడ్ 24-25 పీకే మేడ్ 22-20, యునైటెడ్ సీలోన్ 21-60,

కాఫీ:- కాఫీల్యాండ్స్ 17-50 రాజేంద్ర 12-10,

టెక్స్టైయిల్స్:- కోయంబుటూరు పులెస్ 231-00, కింగ్ హాడ్స్ 262-00, కోయంబుటూరు కాటన్ 170-00, కోయంబుత్తూరు పయోనీర్ 210-00 ధనలక్ష్మి 182-00, మెట్టూరు 280-00, ప్రిమియర్ 264-00 రాజలక్ష్మి 68-00 వాసంత 228-00, వెంకటేశ్ 142-00.

సిమెంట్స్:- ఒరిస్సా 11-10.

కెమికల్స్:-ఫ్యాక్స్ 19-26, తిరుపాత్మాకూర్ కెమికల్స్ 19-20.

ట్రాన్స్పోర్ట్స్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 170-00.

మిశ్రమజాబితా- బిన్నీ 289-00 కార్బొరండమ్ 177-00, మద్రాసు రబ్బర్ 9-85. ఫ్యాక్టీస్ కనెక్ట్ వరి 2-70, ఇండియా 117-20, టెక్స్‌టూల్స్ 123-00. [illegible] కెడ్ బ్రెవెరీస్ 19-00, వెస్టర్న్ ఇండియా ప్లయిఉడ్స్ 190-00.

నగర మార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెని

ఫోన్: 41255

100 కిలో గ్రాముల చూపరం

బుధవారం 31-3-1965

తెల్ల జొన్నలు	63-00	63-00
పచ్చ జొన్నలు	55-00	55-00
పసుపు	100-00	114-00
కందులు	75-00	82-50
ఎర్ర కందులుచిన	70-00	72-00
పెసలు	75-00	79-00
మినుములు	60-00	63-00
లంకలు		
శనగలు	97-75	99-25
ఉలవలు	48-00	50-00
వెల్లంగి	40-00	53-00
వజ్రలు	56-00	57-00
తైదలు		
మక్కజొన్నలు	46-00	47-00
మిర్చి	150-00	200-00
చింతపండు	180-00	150-00
ఉల్లిగడ్డ	11-00	14-00
గోధుమలు	98-00	105-00
ఎర్రగోధుమలు	55-00	88-00
మక్కగోధుమలు	81-00	83-00
కుసుమలు	63-00	64-00
నువ్వులు	140-00	160-00
యిలాతిపలుకు		
చిన్న బస్తా	86-00	100-00
యిలాతిపలుకు		
పెద్ద బస్తా	130-00	133-00
ఆముదాలు	72-50	78-00
ప్రత్తి గింజలు	45-00	48-00
పెద్దకందిపప్పు	105-00	109-00
చిన్నకందిపప్పు	95-00	97-00
మినప పప్పు	83-00	88-00
పెసరపప్పు	104-00	109-00
సెనగపప్పు	122-00	124-00
పిలిసెనగపప్పు	88-00	90-00
లంకపప్పు		
రసియాలుకొత్త	148-00	158-00
యిలాతిశాయ	85-00	90-00
మూనె(10 కిలోలు)	22-75	

బొంబాయి మార్కెట్

బుధవారం,31-3-1965

పెండి కెడి	280-50
పుదీన	91-00
పాదరసం	8600-00
కర్పూరం	80-50
జాజి	850-00
పసుపు	465-00
తగరం	823-00
తుత్తునాగం	450-00

మామూలు గింజలు కెడి

వేరుసెనగ పెద్దవి	63-50
నిజాం	64-50
గోరమాండల్ కెడి	66-00
అవిసె పెద్దవి	44-00
అవిసె చిన్నవి	42-75
ఆముదాలు పెద్దవి	40-00
ఆముదాలు (మధ్యరకం)	41-50
పెరుసెనగనూనె	21-25
అవిసెనూనె	17-50
ఆముదం (మొదటి	18-70
ఆముదం 'రెండవ'	16-00
కొబ్బరి నూనె	87-50
మిరియాలు	208-00
అనగాలు	815-00

వరద నిరోధక సంఘం డచ్ సభ్యుని పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 31

గోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాలలో వరదల నిరోధనకు సమగ్రమైన ప్రణాళిక రూపొందించడానికి భారత ప్రభుత్వం నిపుణుల సంఘాన్ని నియమించింది. హాలెండ్‌లోని వల్లపు పొంగులను కాగు చేయడంలో అనుభవం గడించిన డచ్ నిపుణుని ఇందులోను పాల్గొనడానికి అయిన సేవలను భారత ప్రభుత్వం స్వీకరించింది.

డచ్ నిపుణుడు శ్రీ జె. పెమా. ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 2 నుంచి 8వ తేదీవరకు పర్యటిస్తారు. ఏప్రిల్ 2వ తేదీ సా. 8-00 గంటలకు ఆయన మ్యాడ్రిల్లీనుండి హైదరాబాదు వస్తారు ఆ తర్వాత విజయవాడ వెళ్లి తుంగభద్ర సముద్రంలో కలిసిన కాలువను పరిశీలిస్తారు. పాయలంగా రేవళ్లి ఫ్లడ్ బ్రేకు కాలువను పరిశీలిస్తారు ఆ తర్వాత విజయవాడ వెళ్తారు.

ఏప్రిల్ 4వ తేదీన ఆయన కొల్లేరు సరస్సు ఉప్పుటేరు, ఎగువ కాగాలను పరిశీలిస్తారు. ఆ తర్వాత భీమవరం, వెళ్తారు ఏప్రిల్ 5వ తేదీన కాలువ ఉప్పుటేరు, గుండలో కలిపే కాలువను పరిశీలిస్తారు. ఆ తర్వాత పిఠాపురం వెళ్తారు.

ఏప్రిల్ 6వ తేదీన ఆయన తణుకు, కాకినాడ లిగూడెం వెళ్తారు ఏలూరులో డెల్టా కాలువను పరిశీలిస్తారు ఆ తర్వాత రాజమండ్రి వెళ్తారు. ఏప్రిల్ 7 తేదీన గోదావరి మధ్య డెల్టా గారం ద్వీపం. శంకరగుప్త కాలువలు కాల్వ పలువులను పరిశీలిస్తారు ఏప్రిల్ 8వ తేదీ సా 8-00 గంటలకు రోడ్డు మార్గంగా హైదరాబాదు వెళ్తారు. ఉప్పుటేరు సమూహాలను పరిశీలించి చర్చలు జరిపిన తర్వాత ఆదివారం రా 8-45 గంటలకు హైదరాబాదు నుంచి రైలులో ఒయలు దేరి పూనా వెళారు

ఉగాండా విద్యామంత్రి హైదరాబాదుకు రాక

హైదరాబాద్, మార్చి 31

ఉగాండా విద్యాశాఖ మంత్రి డాక్టర్ జాన్ కిజ్జా ఏప్రిల్ 4వ తేదీన బొంబాయినుండి విమానంలో హైదరాబాదు వస్తారు. అదేరోజు విమానంలో ఒయలు దేరి బెంగుళూరు వెళ్తారు. హైదరాబాద్‌లో ఆయన లేక్ వ్యూ అతిథి గృహంలో బసచేస్తారు. హైదరాబాదులో ఆయన పాలార్ జిల్లా మ్యూజియం దార్శనాలయం సందర్శిస్తారు.

గూడూరు గ్లాస్ ఫ్యాక్టరీ అమ్మాలని ప్రభుత్వ యాచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

ఏప్రిల్ ఒకటో తేదీనుండి గూడూరులోని బ్లాక్ గ్లాస్ ఫ్యాక్టరీని మూసివేయడానికి ప్రభుత్వం నిర్ణయం గైకొన్నదన్నమాట నిజంకాదని ఆదివారం లోగా పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి శ్రీ జి. సి. కొండయ్య శాల్ అసెస్టన్ వోటిమక్కు సమాధానంగా అన్నారు

అయితే ఫ్యాక్టరీని ప్రైవేటు సంస్థకు అమ్మివేయాలని ప్రతిపాదన మాత్రం ప్రభుత్వ పరిశీలనలో ఉందని. ఈ విషయంలో సైతం ఇంతవరకు నిర్ణయం జరుగలేదని మంత్రి చెన్నారెడ్డి ప్రకటించారు.

ఖమ్మోవల ఫ్యాక్టరీ సిబ్బంది ఈ సంవత్సరం మార్చి 1 నుండి వేతనాలు చెల్లిస్తూ ఉండటానికి ప్రభుత్వం డబ్బు సమకూరుస్తేనే పనిచేస్తామని కూడా మంత్రి తెలిపారు.

శ్రీ జి. కొండయ్య శాల్ అసెస్టన్ నోటీసునిస్తూ ఏప్రిల్ 1 నుండి ఫ్యాక్టరీని మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు వార్త తెలపటంవల్ల అయిదేళ్ళ పరిస్థితిగల 150 మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోగలరనిఆందోళన వ్యాపించిందన్నారు.

ఫ్యాక్టరీ నిర్వహణ అసాధ్యమైనదిగా ఉందని ఏడాది కేడాది నష్టం పెరుగుతూ పోతున్నదని, ఫ్యాక్టరిపోటీకి తట్టుకోలేక పోవడంకూడా ఉందని సైపుణ్యంగల కార్మికులు మదరాసు లోని ఫ్యాక్టరీలలో ఉద్యోగాలుచూసుకొంటున్నారని మంత్రి అన్నారు.

ఫ్యాక్టరీ కంట్రోల్ కొద్దు తనివివయాన్ని పరిశీలించి ఫ్యాక్టరీని ప్రైవేటు సంస్థకు అప్పగించడం సాధ్యమైనదా అమ్మివేయడం జరుగుతుందని మాచించిందని కూడా మంత్రి వెల్లడించారు. ఫ్యాక్టరీ ప్రస్తుత కార్మికులతో పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటుచేస్తే అవకాశాన్ని పరిశీలించవలసిందిగా గానీ బుజ్జాలజిమ్మను కోరడమైనదని, ఈ ప్రతిపాదనపట్ల కార్మిక సంఘం ఉత్సాహం చూపలేదని కార్మికులవద్ద డబ్బు లేదు కాబట్టి అప్పరం నిధులు వారుసమకూర్చుకోవడం అసంభవమని అత మ తెలిపినట్టు మంత్రి చెప్పారు.

ఈ పరిస్థితులలో ఫ్యాక్టరీని ప్రైవేటు సంస్థకు అమ్మివేయాలని కాబినెట్ పరిశీలనలకు డైరెక్టరు సూచించారని మంత్రి తెలియజేశారు.

రాష్ట్రంలో 16 కొత్త గిడ్డంగుల నిర్మాణానికి కేంద్రం నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 31

ఆంధ్రప్రదేశ్‌లో అదనంగా మరికొన్ని 6.35 టన్నుల లక్షల ఆహారధాన్యాలను నిల్వచేయడానికి వీలుగా గిడ్డంగులనిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది

కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నిన్న లోక్ సభ ప్రశ్నోత్తర సమయంలో సమాధానంచెబుతూ, రాష్ట్రంలో ఈ కొత్త గిడ్డంగుల నిర్మాణం త్వరలో జరగగలదని చెప్పారు.

వచ్చేవాలంలో 50 వేల టన్నులఆహారధాన్యాలు నిలువచేయడానికి వీలుగా ఒకపెద్ద గిడ్డంగిని నిర్మిస్తారు. 25 వేల టన్నులనిల్వచేయడానికి వీలుగల గిడ్డంగులను కాకినాడ నిజామాబాద్, గుడివాడ, రాజమండ్రి, రేపల్లె మహబూబ్ నగర్‌లలో నిర్మిస్తారు. 20 టన్నుల ఆహారధాన్యాలు పట్టే గిడ్డంగులను, కోదాడ నిజామాబాద్, నెల్లూరు వద్దమూడిలలో నిర్మిస్తారు.

మచిలీపట్నంలో 15 వేల టన్నులు పట్టే గిడ్డంగిని నిర్మిస్తారు. పదేవిటన్నులు పట్టే గిడ్డంగులను, కరీమనగర్, సిద్దిపేట, మెదక్, మార్కాపురంలో నిర్మిస్తారు.

కాళహస్తి మెటల్ కార్మిక వివాదం పరిష్కారానికి కృషి

ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్, మార్చి 31

కాళహస్తి మెటల్ ఫ్యాక్టరీలపనిచేయడానికి యజమానులకు మధ్య ఉత్పన్నమైన వివాదం పరిష్కారానికిగల అవకాశాలన్నిటిని పరిశీలించవలసిందిగా ప్రాంతీయ లేబర్ కమిషనర్‌ను కోరగలమని కార్మిక రవాణాశాఖల మంత్రి శ్రీ వి. గురుమూర్తి శాసన సభ్యులు శ్రీ డి. సీతారామయ్యకు హామీ ఇచ్చారు. వివాదం పరిష్కారం కాని పక్షంలో దానిని వ్యాయపరిష్కారానికి ట్రిబ్యునల్‌కు పంపగలమని ఆయన చెప్పారు.

కాళహస్తిలోని మెటల్ ఫ్యాక్టరీల కార్మికులు గత నెల 6వ తేదీనుండి సమ్మెచేస్తున్నారని యీ సమ్మె యింకా కొనసాగుతున్నదని శ్రీ సీతారామయ్య తెలిపారు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ధాన్యంబియ్యం నిల్వాల ప్రకటనకై ఉత్తర్వు

వివరాలు సేకరించాలని కలక్టరులకు ఆదేశం

హైదరాబాద్, మార్చి 31

40 క్వింటాలులు కన్నా అంతకు మించి కాని ధాన్యం ఉంచుకున్నవారు, 25 క్వింటాలులుకాని అంతకు మించికాని బియ్యం ఉంచుకున్నవారూ ప్రతి పక్షం రోజులకూ ఒకసారి తహసీల్దారుకు నిల్వల వివరాలు తెలుపవలసి ఉంటుంది.

ధాన్యం బియ్యం నిల్వల ప్రకటన సేకరణ ఉత్తర్వులు కింద ఈ నిబంధన విధించడం జరిగింది.

రాష్ట్రంలోని పెద్ద మొత్తం ఉత్పత్తిదారులవద్దగల ధాన్యం బియ్యం పరిమాణాలను మదింపు చేయడానికిగాను పెద్ద మొత్తం ఉత్పత్తిదార్లవద్దగల నిలువలను తనిఖీచేసి పరిశీలించడానికై ప్రభుత్వం ఉత్తర్వు జారీచేయవలసిన అవసరాన్ని గుర్తించింది అందువల్ల ఆయా జిల్లాల కలెక్టరు రాష్ట్రప్రభుత్వానికి హామీనిధ్యం వహించే అధికారులను ఆయా గ్రామాలకు పంపి అక్కడి నిలువలవివరాలు పరిశీలించి ఆ పరిమాణంమేరా అన్నదాన్ని ఆ వారంరోజులలోగా తెలుపుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం ఆదేశించింది

40 క్వింటాలుల కన్నా ఎక్కువ పరిమాణం గల ధాన్యం లేక 25 క్వింటాలుల కన్నా ఎక్కువ బియ్యం నిల్వఉన్న నిల్వదారులు అందరూ కచ్చితం తప్పకుండా తమ నిల్వలను ప్రకటించి వివరాలిస్తారనీ. అదివారం పొందిన ఆధిపత్యం తమ నిల్వలను తనిఖీ చేయడంలో పెద్దఉత్పత్తిదారులు సహకరిస్తారనే ప్రభుత్వం విశ్వసిస్తున్నదని పత్రికా ప్రకటన పరిస్థితిని అధిగమించడానికి ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఉత్పత్తిదారులు డీలర్లు అందరూ కంట్రోలు ధరలకు నియ్యం పరిధాన్యం విక్రయించాల్సిన అవసరం ఉన్నది.

అవసరధాన్యాల పంపిణీ పారదర్శకమైనంత వరకు మామూలు వ్యాపార పరిధిలో జరగాలని ప్రభుత్వం ఆశిస్తూ తెలుపుతున్నది జిల్లాలలో ప్రజల విని[illegible]గ అవసరాల మేరకు ధాన్యాన్ని జిల్లాకలెక్టర్లు అమ్మాయిషీ చేస్తారు. ప్రజావసరాలను అదుకోవడానికి నిలువగా లభ్యమయ్యే పరిధాన్యం, బియ్యం నిల్వలను తెలుసుకోవాలనే దృష్టితో ఈ తనిఖీచర్యలకు ఉత్తర్వు జారీచేసారు ఈ తనిఖీలలోనే అక్రమకట్టిన నిల్వలు లభించిన పక్షంలో ఉత్పత్తిదారులపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించడం జరిగింది. అయితే క్రమతప్పకుండా ప్రతి పక్షం రోజులకు తమవద్ద వున్న బియ్యం, వరి ధాన్యం నిల్వలను ప్రకటించాలని ఉత్పత్తిదారులు, డీలరు అందరికీ ప్రభుత్వం గుర్తు చేయదలచింది. ఆ విధంగా ప్రకటించని పక్షంలో భారత రక్షణ నిబంధనలను ఉల్లంఘించిన నేరం పై తగిన చర్యలు తీసుకోబడతాయి.

వైమానిక దళంలో చేరడానికి యువకుల ముందంజ

ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 31

వైమానిక దళం కాలాకు 32 వార్షికోత్సవం సందర్భంగా వైమానిక దళ సిబ్బంది అధిపతి ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ ఆకాశవాణి ద్వారా ఇచ్చిన సందేశంలో ఉత్సాహం ధైర్య సాహసాలు గల మేధా సంపన్నులైన యువకులేకాక మంచి తమంత శాముగా వైమానిక దళంలో చేరుతున్నారని మన వైమానిక దళాన్ని మరింత శక్తి మంతమైనదిగా రూపొందించడానికి దేశ పరిహద్దులను సంరక్షించడానికి దేశంలోని యువకుల మదుత లభిస్తున్నదనడానికి ఇదే ప్రత్యక్ష సాక్ష్యమని అన్నారు ఆయన తమ సందేశంలో వైమానిక దళ విస్తరణ జరిగిన సందర్భంగా వివిధ అవసరాలను తీర్చడానికి శిక్షణ సంస్థలు విభాగాలు చేసిన కృషిని ప్రశంసించారు వైమానిక దళం విశ్వాసపాత్ర వాటినుండి కూడా ఇది ఒక ద్వితీయమైన సంస్థగా ప్రఖ్యాతి గడించిందనీ: వైమానిక దళం శక్తి మంతంగా కిటుట్టంగా పని చెయ్యడానికి ఉద్యోగుల సమిష్టి కృషి అవసరమనీ ఆయన తమ సందేశంలో వివరించారు.

కృత్రిమ స్వరపేటికల దిగుమతికి అనుమతి

న్యూఢిల్లీ, మార్చి 31

అమెరికాలో టెలీఫోన్ పరికరాలయం రూపొందించిన కృత్రిమ స్వరపేటికలు యిప్పుడు భారతదేశంలో లభ్యం కాగలదు. కంఠతాళాలకి పక్షవాతం రావడం కారణంగానూ, లేదా శ్వాసకోశాలకి శస్త్ర చికిత్స చేయడం కారణంగానూ లేదా మరే యితర కారణం వల్లనైనా మాట పోయిన వారికి యీ స్వరపేటికను అమర్చి వారి గా శాన్ని పరిరక్షించవచ్చును. కేంద్ర ఆరోగ్య సంస్థ ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ కార్యాలయంద్వారా భారత వ్యాపారులకు యీ ఎలక్ట్రానిక్ సాధనాన్ని రూపాయి చెల్లింపు ప్రాతిపదికపై సరఫరా చేయడానికి యీ అమెరికా వ్యాపార సంస్థ అంగీకరించింది. ఈ సాధనాన్ని దిగుమతి చేసుకొనేందుకుగాను దరఖాస్తులను ఏప్రిల్ 30 వ తేదీలోగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖద్వారా పంపుకోవాలి.

ఉగాది సందర్భంగా తపాలా కార్యలయాలకు సెలవు

హైదరాబాదు, మార్చి 31

ఏప్రిల్ 2 ఉగాది పండుగ కావటంలో ఆరోజు తపాలా కార్యాలయాలకు సెలవు. అయితే ఆరోజున ప్రత్యేకంగానిర్ణయించిన సమయాలలోతపాలా బిల్లులు, యితర స్టేమ్ సరకు విక్రయించడం జరుగుతాయి. కెలిగ్రాఫ్ మనియార్డర్లు తీసుకోబడుతాయి. ఆరోజు ఒక పూట తపాలా మాత్రమే అదిగూడాదాకిస్టర్ వస్తువులు కానివి మాత్రమే, బట్వాడా చేయబడుతాయి.

కేంద్ర రోడ్డుసెస్ నిధి

న్యూఢిల్లి మార్చి 31

1964-65 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర రోడ్డుసెస్ నిధినుండి 15 లక్షలు కేటాయించటంజరిగిందనిరవాణా శాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ లోక్ సభలో శ్రీ ఆర్. ఎస్. రెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖితంగా సమాధానమిస్తూ తెలిపారు.

ఈ డబ్బు ఏమేమైనా వినియోగించేది అ వివరాలు సేకరించి లోక్ సభకు సమర్పించడం జరుగుతుందని కూడా మంత్రి ప్రకటించారు.

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, మార్చి 31

హైదరాబాదు, రాయలసీమలోని గుబ్బి స్టాన్ విడ్రోవర్క్స్ యజమానులకు పనివారలకుమధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కారమై హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివేదించింది.

తేయాకు పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ ఏర్పాటు

న్యూఢిల్లి, మార్చి 31

తేయాకు పారిశ్రామిక ఆర్థికసహాయ సంస్థ త్వరలోనే వెలకొల్పబడుతు దని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయి షా నేడు యిక్కడ జరిగిన పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సమావేశంలో చెప్పడిందారు. ఈ సంస్థ తేయాకు తోటల యజమానులకు దీర్ఘకాలిక మధ్యకాలిక ఋణాలిస్తుంది వారికి వాడిల్స్ బ్యాంకులిచ్చిన స్వల్ప కాలిక అప్పులకు ఇది సంస్థ హామీ యిస్తుంది.

తేయాకు ఉత్పత్తిలోనూ, ఎగుమతి వ్యాపారంలోనూ ప్రపంచంలోకల్లా భారత దేశానిదే అగ్రస్థానం. ప్రపంచ దేశాలలో ఉత్పత్తి అవుతున్న మొత్తం తేయాకులో సూరంట 47 వంతులు భారత దేశంలోనే ఉత్పత్తి అవుతోంది భారతదేశపు తేయాకు ఎగుమతులు మొత్తం ప్రపంచ దేశాల ఎగుమతులలో సూరంట 40 వంతులు 1964 65లో మొదటి తొమ్మిది నెలలలోనూ భారత దేశం రూ 103 5 కోట్ల విలువైన తేయాకును ఎగుమతి చేసింది 1964-65 సంవత్సరం ఆఖరుకు ఆ ఎగుమతుల విలువ రూ. 135 కోట్లు వుండగలదని అంచనా భారత దేశపు తేయాకు ఎగుమతివ్యాపారాన్నియింకా పెంపొందించేందుకుఅవసరాలాలున్నాయి తేయాకు తోటల యజమానులకు సర్వ విధాల సహాయ పడేందుకు కృషి జరుగుతోందని యీసమావేశంలో వల్లడయింది

చమర్తు ప్రణాళిక ఆఖరు నాటికి 100 కోట్ల పౌండ్ల తేయాకును ఉత్పత్తిచేయాలన్న లక్ష్యం నిర్దిష్టంగాలేదు ప్రణాళికా కాలంలో పేచేటా కాలంగా 24వేల ఎకరాల విస్తీర్ణంలో తేయాకు తోటలు వేయవలసి వుంటుంది.

గత సంవత్సరం ఆఖరు నాటికి దేశంలో 537 జవుళి మిలుబున్నాయనీ. వీటిలో కాంపోజిట్ మిల్లులు 201 స్పిన్నింగుమిల్లులు246అనీ మిలులలోనూ విశేషాభివృద్ధి రంగంలోనూ మొత్తం వస్త్రోత్పత్తి దాదాపు 772 36 కోట్ల మీటర్లనీ యీ సమావేశంలో తెలియజేశారు

మిలు వస్త్రాల, చేనేత వస్త్రాల ఎగుమతుల తగ్గుదలను అరికట్టడ మయిందనీ 1964 తరువాత నాటి ఎగుమతులు పెరిగాయనీ, మంత్రి అన్నారు. సిరుదు రూ 50 64 కోట్ల విలువైన 66 6 కోట్ల గజాల మిల్లువస్త్రాలూ. రూ7 70 కోట్ల విలువైన 8.60 కోట్ల గజాల చేనేత వస్త్రాలూ. రూ 2 15 కోట్ల విలువైన రెడిమేడ్ దుస్తులూ ఎగుమతి అయ్యాయి అని శ్రీ మనుభాయి షా తెలియ జేశారు.

వైమానిక దళోత్సవ సందర్భంగా అభినందనలు

న్యూఢిల్లి మార్చి 31

ఏప్రిల్ 1వ తేదీన జరుగనున్న భారత వైమానికదళం కాలాకు 32వ వార్షికోత్సవం సందర్భంగా వైమానిక దళ సిబ్బంది అధిపతి ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్‌కు రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ శుభాకాంక్షలు, అభినందనలు తెలియచేశారు.

ఈ సందర్భంగా ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్‌కు రక్షణ శాఖ ఉపమంత్రి డాక్టర్ డి ఎస్. రాజకూడా అభినందనలు తెలియజేశారు.

వాణిజ్య నౌకల సంఖ్య పెరుగుదల

న్యూఢిల్లి, మార్చి 31

విదేశ మారక ద్రవ్యం విషయంలో కష్టాలు ఎదురైనప్పటికీ భారతవాణిజ్య నౌకలను పెంపొందించే విషయంలో సంతృప్తికరమైన అభివృద్ధినిసాధించటం జరిగిందని 1964-65కు ప్రభుత్వరవాణా మంత్రిత్వశాఖ వార్షిక నివేదికలో తెలుపబడింది.

1964 నవంబరు మాసాంతానికి ఈ దేశం 13.67 లక్షల జి ఆర్. టన్నుల బరువుగల నౌకలను కలిగివున్నదనీ 1963 నవంబర్ నెలాఖరుకు ఈ దేశానికి వున్న నౌకల బరువు 12.18 లక్షల జి. ఆర్. టన్నులు మాత్రమేననీ. ఈ నివేదికలో తెలుపబడింది. స్వదేశీయ వర్తకానికి అంతానికి సముద్రయానం నిర్వహించే నౌకల బరువు 15 లక్షల జి. ఆర్. టన్నులు, నిర్మాణంలో వున్న నౌకలు తయారు చేయటానికి ఆర్డరు యివ్వబడిన నౌకల బరువు 5 లక్షల జి. ఆర్. టన్నులు వుండగలదని. ఈ విధంగా ఈదేశం నౌకలబరువు 20లక్షల జి ఆర్. టన్నులు వుండగలదని తలంపు

కార్మిక మంత్రి పర్యటన

కార్మిక, రవాణాశాఖామంత్రి శ్రీ వి వి గురుమూర్తి ఏప్రిల్ 4వ తేదీన హిందూపూర్‌కు బయలుదేరి వెళ్తారు మర్నాడు అధికార అనధికార సమావ

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రతి మానవుని హృదయాన్ని ఆకట్టుకొన్నది....

—ఋషి పుంగవుని కూడా జంచింది.

పుష్ప పిక్చర్స్ వారి

చిత్ర లేఖ

(ఈస్ట్‌మన్ కలర్‌లో)

తారాగణం: అశోక్ కుమార్, మీనాకుమారి, ప్రదీప్ కుమార్, మీనూ ముంతాజ్, మెహమూద్ శోభన

దర్శకత్వం: సంగీతం: పాటలు

కేదార్ శర్మ రోషన్ సాహిర్

నవరంగ్ మినర్వా

హైదరాబాద్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-15 6-30, 9-30

ఆటల సమయాలలో అడ్వాన్స్ బుకింగ్ కలదు.

ఇంకా:

రీగల్ లక్ష్మి పరిభాత్

కోఠీ గుల్బర్గా నాంపల్లి

బహదూర్‌గూడ్ విజయారిలీజ్

ధరల బెడద

2వ పేజీ తరువాయి

రాష్ట్రం ఉత్పత్తికి వ్యక్తి వినియోగించిన దానికి మధ్య ఉన్న తేడా వ్యవసాయదారుల సంపాదనలు పెరుగుతున్న కొద్దీ వినియోగం కూడ పెరుగుతుంది అప్పుడు "మార్కెటబుల్ సర్ ప్లస్"కు అంతరాయం వాటిల్లుతుంది దేశంలో జరుగుతున్న ఉత్పత్తిని పెరుగుతున్న జనాభాకు లెక్కలోనికి తీసికొని సమస్యను పరిష్కరించాలి

దేశరక్షణ ఖర్చు

చైనా వారు అన్యాయంగా, అక్రమంగా మన దేశం మీద దాడి చేసిన దగ్గర నుంచీ మన రక్షణ వ్యయం 10 శాతం పెరిగింది సైన్యంలో చేరిన వారందరికి నిత్యజీవితావసర వస్తువులు యుద్ధపరికరాలు మొదలగునవి సప్లయి చెయ్యవలసిన బాధ్యత మనపై నపడింది. గ్రామీణ ప్రాంతాలనుంచి అనేక మంది రంగరూటాలైన సైన్య విభాగాలలో చేరటం ఖర్చులు పెరగడం అధికధరలకు దోహదం చేసినవి

వ్యాపారరంగంకూడా విస్తృతమయినది ఈనాడు ఉద్యోగాలకన్నా వ్యాపారమే బాగా ఉన్నదనిపిస్తున్నది. మొదటిరెండు ప్రణాళికలు పరిశీలిస్తే మన జాతీయాదాయం వాటిల్లువల అనుకొన్న దానికన్నా పెరిగిందని చెప్పుట కవకాశమున్నది ప్రతి ప్రణాళికాకాలాన్ని చూస్తే నిరుద్యోగం పెరిగిపోతున్నది. ప్రణాళికల లక్ష్యసాధన విషయంలో పసం తో వెనుకబడి ఉన్నా ప్రణాళిక సంఘం వారు అనుకున్న దానికన్నా వస్తువులధరలు విపరీతంగా పెరిగాయి రెండవ ప్రణాళికలో రు 950 కోట మేరకు తృతీయ ప్రణాళిక మొదట మూడేండ్లలో రు 764 కోటమేరకు లోటు ఆర్థిక విభాగాన్ని అనుసరించటంవలన దేశం లో విషమ పరిస్థితులు ఏర్పరుచినవి

అతి లాభాపేక్ష

అవసరమైన వస్తువులను మార్కెటులో విడుదల చేయకుండా అమితంగా లాభంపొందే ఆశతో వ్యాపారస్తులు అక్రమంగా నిల్వలుచేస్తున్నారు. ఈ వ్యాపారం విచిత్రంగా వుంటుంది మార్కెటులో సరుకు లేనప్పుడు. నిల్వవుంచిన సరుకును అధికధరలకు వ్యాపారస్తులు విక్రయిస్తారు సరుకు ఇమ్మడంగా వస్తుంటే దాచిన సరుకును విడుదలచేసి సొమ్ముచేసుకొంటారు, మనదేశంలోని వ్యాపారులకు మన ప్రభుత్వ యంత్రాంగం బలహీనతలు బాగా తెలుసు నూనె ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం అనుటవల్ల ఖర్చు పెరగటమేగాని తగుమాత్రం చూపదు అందువల్ల ధరలు పడిపోవుటకు అవకాశము లేదు. ఇటి వ్యాపారస్థులంతా సాధారణంగా పెద్ద వ్యాపారస్తులే ఉంటారు

కర్తవ్యం

మన ప్రణాళికలను వాస్తవికదృష్టితో నిరీక్షించుకోవాలి సహకార రంగం పారిశ్రామికరంగం వ్యవసాయరంగం అన్నిటిలోను ధనాఢ్యులదే పైచేయిగా ఉన్నది వానాటికి సామాన్య ప్రజల స్థితి దిగజారుతున్నదే గాని వారి ఆర్థికఅంతస్థు పెరగటం లేదు. ప్రణాళికలు ఫలప్రదం కావాలంటే అని ప్రజలకు ఉపయోగంగా ఉండాలి ఆరు లక్షల గ్రామాలలో పేలక్షల గ్రామాలు అదాకా రోడ్డు సౌకర్యంగాని విద్యుద్దీపాది కనీసవసతులుగాని లేకుండా వుంటున్న యీ తరుణంలో కేవలం పట్టణాల వృద్ధికి గాక గ్రామాల వికాసానికి తొలి ప్రాధాన్యం యివ్వకుంటూ, ప్రణాళికా పథకాలను పునః పరిశీలన చేసికొనటం అవసరం మన ఆహార విధానానికి సర్వత్ర ప్రయోజనాలు కలగాలంటే మనం రూపొందించే ప్రణాళికలు పల్లెటూరుల సహకారాన్ని పొందే విధంగా కుదించాలి. నేటి అవసరాలు ప్రజలు రేపటి దాకా వాయిదా వేసుకొని నేడు త్యాగం చేయగలిగితే భారత దేశాభివృద్ధిని ప్రజలే పెంపొందించగల్గుతారు అని అశోక్ మెహతాగారన్నారు ప్రణాళికలు విధానాలు ప్రజలలో స్వతంత్రమైన ఆధారపడేటట్లు చేయలేక పోతే దేశంలోని దారిద్ర్య సమస్య పరిష్కారం కాదు అంటూ ప్రణాళికా రచనా మండలి ప్రముఖ సభ్యుడైన శ్రీ వి. ఆర్. పి రావు గారన్నారు. టన్నుల కొలదీ ఉపన్యాసాలు చెప్పటం కంటె ఒక మంచి పని చేయటం మంచిది ఈ సంగతి పెద్దలందరకు తెలుసు. వాస్తవికతకు అనుగుణంగా నిర్ణయించుకొనే పథాలోచనా రావంతకాలం యిలాంటి అవకతవకలు అనివార్యమై యెదురు బొదురులు లేని అస్తవ్యస్తపు పరిపాలన ప్రభుత్వ యంత్రాంగానికి తప్పదు.

ప్రభుత్వ యంత్రాంగంపై వివిధ

పిచ్చాసుపత్రి ఉద్యోగుల బైఠాయింపు సమ్మె విరమణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 31

(ప్రభుత్వ పిచ్చాసుపత్రి) ఉద్యోగులు అప్పటి అవరణలో బైఠాయింపువ్యాప్రహం చెస్తున్నారని ఆరోగ్య మంత్రి శ్రీ యస్. ఆర్ పై. శివరామప్రసాద్ నేడు అసెంబ్లీలో శ్రీ లెచ్చేటి విశ్వనాథం అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రకటించారు

ఐయస్.టి యు సి కి అనుబంధంగా గల ఆంధ్రప్రదేశ్ హెల్త్ హాస్పిటల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొన్ని వ్యక్తిగత కోరికలు సంబంధించి అభ్యర్థనలు చేశారని అని మార్చి 21లోపల పరిష్కరించినట్లయితే ఉద్యోగులు మార్చి 29 నుండి పిచ్చాయింపు సత్యాగ్రహం జరుపగలరని వారాలరని మంత్రి తెలియజేశారు.

అభ్యర్థనలపై తీవ్రయోచన జరుగుతున్నదని మంత్రి ప్రకటించారు.

ప్రదర్శకులు పిచ్చాస్పత్రి అవరణలో టెంటు వేసుకొని తాడ్ స్కీర్లు ఉపయోగించి పథ్య నివారాలు ప్రదర్శనాలు సాగిస్తూ రోగులకు అశాంతి కలిగించారని కూడా మంత్రి చెప్పారు ఉద్యోగులకు, అస్పత్రి అధికారులకు మధ్య మార్చి 27న ప్రాంతీయ లేబర్ కమిషనర్ సంప్రతింపులు ఏర్పాటు చేశారని. సంప్రతింపుల తరువాత సత్యాగ్రహాన్ని వెంటనే విరమించడానికి ఉద్యోగుల ప్రతినిధులు అంగీకరించారని మంత్రి ప్రకటించారు.

జాతీయ దక్షణనిధికి విరాళాలు

హైదరాబాద్, మార్చి 31

హైదరాబాదులోని పర్యే బృందం 2 కార్యాలయ సిబ్బంది వారు 6వ ఫిబ్రవరిలో జాతీయ రక్షణనిధికి రు 28-లు విరాళంగా యిచ్చారు

స్థాయిలలో రాజకీయ వత్తిడిలు పెచుపెరుగుతున్నా అనినీతికి ఒక కారణం. స్వయంకృత ప్రజాస్వామిక రాజకీయ వాతావరణంలోనే అవినీతి తిరిహిత యంత్రాంగం ఏర్పడగలదు నేడు ఎటు చూచినా స్వర్థ, పోటీ, అసూయ ప్రాపిమానము, అహంకారము, మమత్వం సంకుచితత్వము మొదలగు దుర్గుణములు పైశ్వరవిహారము చేస్తున్నవి.

కొరగాని, అక్కరకురాని, ఆర్థికంగా అదాయం, సాంఘికంగా శాంతి-సుఖం కలుగని పనులను మన ప్రభుత్వం తలపెట్టక, లోపాలను సరిదిద్దుకుంటే, దేశంలో సమవర్తనము, సమరసత్వము పామరస్వము, పామరజన్యముతిరిగి అంకురించడానికి తగిన వాతావరణం ఏర్పడుతుంది.

తెలుగులో బోధనపట్టు రాష్ట్ర యూనివర్సిటీల అనాసక్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

కాలేజీస్థాయిలో తెలుగులో విద్యాబోధనగురించి రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీలు మూడు విధాలుగా పరేయరు పై ఖరుల నవలంబించాయని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

మూడు యూనివర్సిటీలు భిన్నపైఖరుల నవలంబించడం పరితాపకరం నిర్దిష్ట విధానాన్ని రూపొందించడం జరగితే దని ఆయన అన్నారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఈ విషయమై ఇంకా "ఆలోచిస్తూనే"ని ఉస్మానియా యూనివర్సిటీ ప్రయోగాత్మకంగా ఆర్. వి వి ఆర్ మహిళా కళాశాలలో తెలుగును బోధనాభాషగా ప్రవేశపెడితే విద్యార్థుల సంఖ్య 14నుండి 7కు తగ్గిందని, ఫలితం ప్రోత్సాహకరంగాలేదని తెలుగు తరగతులు తీసివేయవలసివచ్చిందని తెలిపినది. ఆంధ్రా యూనివర్సిటీ చేసాని కంతటికీ ఒకేవిధమైన పదజాలాన్ని సిద్ధపరచినమీదట కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం గైకొన్న తరువాత ఈ విషయమై ఆలోచించగలమని తెలిపినదని ముఖ్య మంత్రి తెలియజేశారు.

రాష్ట్ర యూనివర్సిటీలు భిన్నాభిప్రాయాలు ప్రకటించిందు వల్ల ప్రభుత్వం ఏదైనా చర్య గైకొనే ముందు పెద్దలను విద్యావేత్తలను సంప్రతించ నిశ్చయించరని ముఖ్యమంత్రి ప్రకటించారు.

తొందరపడి ప్రాంతీయ భాషను బోధనాభాషగా చేసినట్లయితే ముప్పుందు మన విద్యార్థులకే అని నష్టదాయకంగా పరిణమించవచ్చునని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

యూనివర్సిటీలు ఒక నిర్ణయానికి వచ్చే దాకా ఎదురుచూడటం కంటే ప్రభుత్వమే నిర్ణయం గైకొనాలని శ్రీ వి. విశ్వేశ్వరరావు సూచించగా ఇది అత్యంత ప్రధానమైన విషయమని రాష్ట్రంలోని విద్యావేత్తలను, ఇతర రాష్ట్రాలలోని నిపుణులను సంప్రతించిన మీదట నిర్ణయం గైకొనడం బాగుంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ వెన్నెటి:- తెలుగును అధికారభాష చేస్తూ ఈ సంవత్సరం ఆఖరువరకే చట్టంచేయాలని ప్రభుత్వంసంకల్పించింది కదా, కాలేజీలు తెలుగులో విద్యాబోధన చేయనప్పుడు ఆ నిర్ణయంవల్ల కలిగే ప్రయోజనమేమిటి?

ముఖ్యమంత్రి:- అవును, ఇదికూడా గమనించవలసిన విషయమే

శ్రీ అయ్యపురెడ్డి- దేశంలో పయూనివర్సిటీయైనా ప్రాంతీయభాషను బోధనాభాషగా చేసిందా?

ముఖ్యమంత్రి- నాకు తెలియదు మదరాసు రాష్ట్రంలోకొన్ని కాలేజీలలో ప్రయోగాలు జరిపినట్టున్నది. కాని ఫలితాలు ప్రోత్సాహకరంగా లేవు

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:- తెలుగు బోధనాభాషచేస్తే ఒక రాష్ట్రంనుండి మరొక రాష్ట్రానికి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు సాగడంలో ఇబ్బంది కలుగుతుందని కూడా కొందరు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యమంత్రి -అవునండి

ఈ సందర్భంలో స్పీకరు ఎజండాలోని తరువాతి అంశాన్ని తీసుకున్నారు.

నేడే చూడండి

మాధవీ పొడక్షన్స్

పాండవ వనవాసము

దర్శకత్వం K. కామేశ్వరరావు. నిర్మాత: A. S. R. ఆంజనేయులు

సాగర్ -హైదరాబాద్ ప్యారడైజ్ -సికింద్రాబాద్

రోజూ 2 ఆటలు రోజు 2 ఆటలు

పండితులు, పామరులు పత్రికల ప్రశంసల నందుకున్న, రెండు కళ్ళ పౌరాణిక డాక్యుమెంటరీ చిత్రం

శ్రీ శైలక్షేత్ర మహిమ

ప్యారడైజ్ థియేటరులో మాత్రం చూపబడుతోంది

విజయవంతమైన 17వ వారం!

శ్రీ వాణీ ఫిలింస్

నాదీ ఆడజన్మే

తారాగణం- ఎన్. టి. రామారావు. సావిత్రి. జమున

రచిత:- S.V. రంగారావు B.Sc. సంగీతం:- ఆర్. సుదర్శనం

రాహత్ మహల్ -ముషీరాబాద్ (హైదరాబాద్)

సా॥ 6.00, 9-30

మరియు సుందర్ -ఖమ్మం అలంకార్ -సూర్యాపేట

— మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్ రిలీజ్ —

నేడే చూడండి



కమల్ -హైదరాబాద్ రాజేశ్వర్ -సికింద్రాబాద్

రోజూ 2 ఆటలు: 2-00, 5-45, 9-30

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gova Sastry.

రేడియో కార్యక్రమాలు

శుక్రవారం 2-4-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-20 గాంధీమార్గము 7-45 సమర్థ సంగీత: సి. హెచ్. భీమశంకరరావు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 ఉగాదిపాటలు: బృందగానం 8-30 ఉగాది-సూతన వత్సరోదయం పద్యములు. పాటలతో కూడిన కార్యక్రమము 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన చిత్రమీమ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 మొఘుబాయ్ కుర్డికర్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రసక్తాంశం 6-20 హైదరాబాద్ ఎ వరె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ బి వరె 7-30 సగరోంకే ఝూంకే (ప్రహసనం, హిందీ) 7-45 హైదరాబాద్ సి వరె 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 రేడియో నాటకవిస్తారం (విజయవాడ నుండి రిలే) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

కడప

336.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వరె 7-45 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వరె 9-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వరె 2-10 గొనబీడు చెక్‌హువన్ పాపెట్ బృందం, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జయభేరి 7-45 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే) 8-50 హైదరాబాద్ ఎ వరె 9-15 జరుగుతున్న సంఘటనలు ప్రసంగము 9-30 హైదరాబాద్ ఎ వరె 10-30 హైదరాబాద్ ఎ వరె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 విశ్వావసు, శుభోదయం ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ఈనెల పాట 7-20 గాంధీ మార్గము 7-45 ఉగాది పాటలు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలితసంగీతం (హైదరాబాద్ నుండి రిలే) 8-30 హైదరాబాద్ వరె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 నవరసమంజరి కదంబ కార్యక్రమము 12-30 కార్మికులకార్యక్రమము: ఫిల్మ్ సంగీతం 1-00 వనితావాణి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రసక్తాంశం (హైదరాబాదు నుండి రిలే) 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము: పంచాంగ శ్రవణం 7-30 జయభేరి (హైదరాబాద్ నుండి రిలే) 7-45 సంగీతకచేరి (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విశ్రామ సంగీతం 9-30 వార్తా ప్రసారం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

నేటి నుండి

రీగల్ -(హైదరాబాద్)

2 ఆటలు: 6-30, 9-30

అశోక్ మూవీస్.....

సుమంగళి

దర్శకత్వం- ఆదుర్తి

నేడు మధ్యాహ్నం 1-30 గంటలకు

గొప్ప అఖిలభారత ప్రీమియర్

జంటనగరాల ప్రేక్షకులకు ఉదోక సవాల్!

మీ జీవిత కాలంలో ఈ విధమైన చిత్రాన్ని చూచియుండరు

"కింగ్ కాంగ్" కంటె గొప్పది.....

"రుస్తుమె హిందీ" కంటె ఉన్నతమైనది.....

"అయా తూఫాన్" కంటె ఉత్తమమైనది.....

దారాసింగ్ "ట్విస్ట్" మీచే నృత్యం చేయిస్తుంది

దారాసింగ్ "కుస్తీ" మిమ్ము మంత్రముగ్ధులను చేస్తుంది

దారాసింగ్ "కత్తియుద్ధం" మిమ్ము పోరాటానికి కవ్విస్తుంది

పింకీ ఫిలిమ్స్ వారి ఫేర్ దిల్

తారాసింగ్, పద్మిని చౌధురి జయంత్, షకీలా, నూతన్, పాలీ భగవాన్, పద్మిని ప్రఖ్యాత మల్లయోధులు బిల్ రాబిన్సన్, రే ఆపోలో, రంభాబా

నిర్మాత: జానీ తల్వార్ రచన, దర్శకత్వం: చాంద్

సంగీతం: సి. రామచంద్ర పాటలు: హస్రత్ జయపూరి

అశోక్ -హైదరాబాద్ మనోహర్ -సికింద్రాబాద్

నేడు, రేపు శని, ఆదివారాలు రోజుకు 4 ఆటలు:

12-30, 3-30, 6-30, 9-30

జగత్ పిక్చర్స్ విడుదల

8వ సంవత్సరోత్సవం!

తారాగణం: ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజనాల, రాజశ్రీ

బసంత్ నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

అపూర్వమైన ప్రశంసలు, కనీవినీ ఎరుగని జనసందోహం

* తేనె మనసులు *

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు నిర్మాత: సి. సుందరం సంగీతం: కె. వి. మహదేవన్

దీపక్ మహల్ -హైదరాబాద్ అజంతా -సికింద్రాబాద్

రోజు 4 ఆటలు: నేటి నుండి 6 ఏప్రిల్ వరకు 11-00, 2-30, 6-00, 9-30

మొదటి వారంలో అడ్వాన్సు బుకింగ్

దీపక్ -హైదరాబాద్ ఉ॥ 11-00, 1-00 మధ్య

అజంతా -సికింద్రాబాద్ ఉ॥ 11-00 1-00 మధ్య మధ్యాహ్నం 3-00 6-00 మధ్య

శ్రీనివాస్ -వరంగల్ విక్టరీ టాకీస్ -నిజామాబాద్

(శ్రీ పిక్చర్స్ విడుదల